ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 22-08-2026 పేజీలు : 16

## రోడ్డు ప్రమాదంలో

# యువకుడు మృతి



స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 21, (విజన్ ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని నమిలిగొండ మైనారిటీ పాఠశాల సమీపంలో శుక్రవారం ద్విచక్ర వాహనం లారీ ఢీకొన్న ప్రమాదంలో ఐటీఐ విద్యార్థి మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఇదే గ్రామానికి చెందిన గాదె దశరథం కోమల దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారి కుమారుడు గాదె అశ్రిత్ (18) ప్రైవేట్ కళాశాలలో ఐటీఐ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అశ్రిత్ తన మామ

3 పేజీలో...

# ఎసిబి అధికారుల వలకు చిక్కిన పంచాయతీ కార్యదర్శి



జన్నారం, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర) : ఎసిబి అధి కారుల వలకు లింగయ్యపల్లె గ్రామపంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి చిక్కింది. శుక్రవారం రోజున జన్నారం మండలంలోని లింగయ్యపల్లె గ్రామపంచా యతీ కార్యదర్శి వరలక్ష్మిని ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎసిబి ఆదిలాబాద్ డిఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకా రం లింగయ్యపల్లె గ్రామవాసి ఇంటి నిర్మాణం చేప ట్టడానికి కావలసిన అనుమతి పత్రం కోసం కార్యదర్శి వరలక్ష్మిని సంప్రదించగా ఆమె 15 వేల రూపా యలు డిమాండ్ చేసిందని చివరకు 13 వేలకు ఒ ప్పందం కుదుర్చుకున్నట్లు బాధితుడు తమ దృష్టికి తీసుకవచ్చాడని తెలిపారు. ఎసిబి అధికారుల సూచనల మేరకు బాధితుడు13 వేల రూపాయల నగదును కార్యదర్శికి ఇవ్వాలని వెళ్లగా ఆమె నగ దును తీసుకోకుండా ఆమె స్నేహితునికి ఫోన్ పే నెంబరుకు పంపాలని అనడంతో బాధితుడు ఫోన్ ఫె చేశాడని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబి అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి రికార్డులను పరిశీలించి కార్యదర్శి తోపాటు ఫోన్ ఫె నంబర్ గల వ్యక్తిని సైతం అదుపులోకి తీ సుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు . ప్రభుత్వ ఉద్యోగులు చేసే పనుల విషయంలో లంచం డిమాండ్ చేస్తే 1064 నెంబర్ ను సంప్రదిం చాలని ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో వుంటామని ఆయన తెలిపారు.

## అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**వైద్యులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



3 పేజీలో...

# తెలంగాణలో విద్యా కార్యక్రమాలు చేపట్టండి

**ఆక్స్‌ఫర్డ్ వర్సిటీకి సీఎం రేవంత్ ఆహ్వానం**
**900 ఏళ్ల చరిత్ర కలిగిన ఆక్స్‌ఫర్డ్ విద్యావేత్తలతో ముఖ్యమంత్రి సమగ్ర చర్చలు**
**తెలంగాణ యువత, ఉద్యోగ నిపుణులతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసిన ఆక్స్‌ఫర్డ్ ప్రతినిధులు**
**సోమర్‌విల్ కాలేజీలో దివంగత మాజీ ప్రధాని ఇందిరా చిత్రపటాన్ని సందర్శించిన సీఎం రేవంత్**



లండన్, ఆగస్టు 21, 2026 : తెలంగాణలో విద్యా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని... లండన్ లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ ఆహ్వానం పలికారు. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి శుక్రవారం 900 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత లండన్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించారు. తెలంగాణతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్య అవకాశాలు, రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు కల్పించే అంశాలపై ప్రముఖ విద్యావేత్తలతో విస్తృతంగా చర్చించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లావాట్‌నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ మాయా ట్యూడర్, బేలియోల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ ఫైసల్

12

# రైతులకు స్ప్రింక్లర్ పైపులను పంపిణీ

**- నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**



తిమ్మాజిపేట రిపోర్టర్ (విజన్ ఆంధ్ర) ఆగస్టు 21 శుక్రవారం : నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలోనీ రైతు వేదిక నందు తిమ్మాజిపేట మండలానికి సంబందించిన రైతులకు స్ప్రింక్లర్ పైపులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా –పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో భాగంగా తిమ్మాజిపేట మండలంలోని మర్రికల్ గ్రామంలో నూతనంగా

# పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**
**- జిల్లా కలెక్టర్లు, నీటి పారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ మంత్రి సమీక్ష**



నిజామాబాద్, ఆగస్టు 21 :( విజన్ ఆంధ్ర ) : రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, నీటి పారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

2 పేజీలో...

# దెబ్బతిన్న ఇంటిని పరిశీలించిన తహసీల్దార్ అశోక్

**బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువుల అందజేత..**



కొండాపూర్ విజన్ ఆంధ్ర ఆగస్టు 21 : మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఎర్రోళ్ల సుజాతకు చెందిన పెంకుటి ఇల్లు అకస్మాత్తుగా దెబ్బతింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ అశోక్ వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తహసీల్దార్ అశోక్ గ్రామ సర్పంచ్ జి. శ్రీనివాస్ గౌడ్, జీపీఓ సుమలతతో కలిసి దెబ్బతిన్న ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు నిత్యావసర వస్తువులను అందజేసి, కుటుంబానికి అండగా నిలిచారు. ఇల్లు దెబ్బతినడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి శాశ్వత పరిష్కారం కల్పించేలా 'ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం -- 2వ దశ' కింద నూతన గృహం మంజూరుకు ప్రతిపాదించడం జరిగింది. అనుకోని ఘటనతో ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి తక్షణమే స్పందించి నిత్యావసర వస్తువులు అందించడంతో పాటు, నూతన ఇంటి కోసం ప్రతిపాదన చేయడంపై గ్రామస్థులు తహసీల్దార్ అశోక్‌ను అభినందించారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



సిర్గాపూర్ విజన్ ఆంధ్ర ఆగస్ట్ 21 : నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని కద్పల్ గ్రామానికి చెందిన ఎస్‌ఐ లక్ష్మణ్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని, మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.
ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదవ్‌రెడ్డి, బాల్రామ్, ముంతాజ్ సెట్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ. 2,800 కోట్లు విడుదల చేసిందని తెలిపారు.

కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. నిర్వాసితులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ భవేష్ మిశ్రా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ముందుంటా - గ్రామాన్ని ఆదర్శనంగా తీర్చిదిద్దుతా

**- నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ.**

**- రెండవ,ఏడవ వార్డుల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం.**

**- అండర్ డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసిన సర్పంచ్,ఉపసర్పంచ్**



నందిగామ:ఆగస్టు 21(విజన్ ఆంధ్ర న్యూస్): గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ,అభివృద్ధిలో ముందుకు సాగుతూ – గ్రామాన్ని ఆదర్శనంగా తీర్చిదిద్దుతానని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు,నందిగామ స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు. రంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీలోని రెండవ వార్డు మరియు ఏడవ వార్డుల్లో వార్డు సభ్యులు వెంకటేష్ గౌడ్,శివగళ్ల సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్ లు గ్రామపంచాయతీ నిధులతో అభివృద్ధి నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకుల తోకలిసి అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తక్షణమే సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. వార్డులో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి,అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు వార్డు సభ్యులు శివగళ్ల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్, పిఏసీఎస్ చైర్మన్ కుందారపు వెంకటరెడ్డి,వార్డు సభ్యులు పట్నం కృష్ణ యాదవ్,బొమ్మగల్ల నరసింహులు,శివగల్ల ప్రవీణ్,అగ్గి ప్రసాద్ గౌడ్,కిట్టు,లింగం నాయక్, గ్రామ అధ్యక్షుడు కేశవోని రామచందర్,మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి,సహకార సంఘం డైరెక్టర్ లు అగ్గి అంజయ్య గౌడ్ చెన్నగళ్ళ జంగయ్య,నాయకులు చందర్ రెడ్డి,శివకుమార్ గౌడ్,అగ్గి సురేష్ గౌడ్,నర్సింలు,మురళి,సుమన్, ఎర్రగారి రమేష్,అభిరెడ్డి,సప్పిడి మహేష్ బాలరాజ్,రహమత్ అలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రజల భాగస్వామ్యం కీలకం

**-జీడిమెట్ల సర్కిల్‌లో 'ఫ్రైడే--డ్రై డే' కార్యక్రమం**

**-ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**

**- నిల్వ నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి**

**- డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రజలకు అవగాహన**

**- ప్రజల భాగస్వామ్యంతోనే దోమల వ్యాప్తికి అడ్డుకట్ట**

**- కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్, ఎంటమాలజీ సిబ్బంది**




జీడిమెట్ల, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): దోమల వ్యాప్తిని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు జీడిమెట్ల సర్కిల్ పరిధిలో 'ఫ్రైడే--డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. 284--గణేశ్‌నగర్ వార్డు పరిధిలోని సుదర్శన్‌రెడ్డి నగర్‌లో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బంది, కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు కాలనీ వాసులకు దోమల ఉత్పత్తికి ప్రధాన కారణమైన నిల్వ నీటిపై అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాలు, ఖాళీ ప్రదేశాలు, కుండీలు, పాత సామగ్రి తదితర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు. డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు. ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వారానికి ఒకరోజు ప్రత్యేకంగా నిల్వ నీటి ప్రదేశాలను పరిశీలించి శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్--55 డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్, ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బంది, సుదర్శన్‌రెడ్డి నగర్ కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు పాల్గొన్నారు. దోమల నియంత్రణలో ప్రజలు అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**- ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తా**

**- అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతాం**



దుండిగల్, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నాయకులు, కాలనీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సానుకూలంగా విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా, నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరగనున్న శుభకార్యక్రమాలకు హాజరుకావాలని పలువురు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా మిగిలి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 21 ( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ డివిజన్ పరిధిలోని అంకాపూర్ రోడ్డులో ఉన్న అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించి వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం హాయంలో నిలిచిపోయి ఉన్న ఇళ్లను పరిశీలించి లబ్దిదారులకు న్యాయం చేయడం అసంపూర్తిగా ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని పొంగులేటి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల అనుసంధానం అసంపూర్తిగా మిగిలిన ఇళ్లను పూర్తి చేయడానికి అవసరమైతే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం నిధులను కూడా వినియోగిస్తామని ప్రభుత్వం స్పష్టంచేసింద నీ మంత్రి అన్నారు స్థానిక డిమాండ్ ఆర్మూర్ ఏరియాలోని ఈళ్ళ పనులు చాలా కాలంగా పెండింగ్లో ఉండడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని దీనిని యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మరియు స్థానిక నేతలు దృష్టికి తీసుకెళ్లారు రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన ఉమ్మడి జిల్లాల హౌసింగ్ ప్రాజెక్టులను సమీక్షా జరిపి త్వరత గతిన ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని అధికార యంత్రంగాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమం...

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 21 ( విజన్ ఆంధ్ర ) శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రత దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరునగర్లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి సతీమణి గండ్ర జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొని, వారి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

మంజూరునగర్లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమానికి మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి,అమ్మవారి ఆశీస్సులతో భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదే విధంగా వచ్చే నెల అనగా సెప్టెంబర్ 4వ తేది నుండి 7వ తేది వరకు జరిగే ఆలయ వార్షికోత్సవ, పవిత్రోత్సవ కార్యక్రమాల్లో కూడా పాల్గొన్ని, ఆ స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు.



### అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే
# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### వైద్యులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర ) చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులు, ప్రసూతి విభాగం, ఐసీయూ, రక్త పరీక్షల ల్యాబ్లను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ఆసుపత్రిలోని సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో బాధపడుతూ వైద్యసేవలకు వచ్చే ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రంగా ఉందని అభినందించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్త నియామకాల ద్వారా వైద్యులు, సిబ్బంది అందుబాటులోకి రావడం, మాతా శిశు సంరక్షణ సేవలు, ప్రసవాల సంఖ్య పెరుగుతుండటం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. రోగుల నమూనాలను టీ–హబ్కు పంపించి పరీక్షల నివేదికలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యాధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారు.

బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలు కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. కోసం ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్లు (ఐఎల్ఆర్ ) మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వార్డుల్లో ర్యాక్లు, డిస్పోజల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

గత నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న అల్ట్రాసౌండ్ మిషన్ ప్రోబ్ సమస్యను పరిష్కరించి, యంత్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. మహదేవ్పూర్ సామాజిక ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, నియామకానికి మీకు తెలిసిన మిత్రులు ఉంటే నియామకానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. పాము, తేలు వంటి విష జంతువుల మందులు, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ఈ తనిఖీలో ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ వసంత రావు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక లాభానికి అధ్యక్ష పదవి ఇస్తే మండలం ఆగమవుతుంది..

- కొండాపూర్ సర్పంచుల్లో సంచలన వ్యాఖ్యలు..
- సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవిపై అసంతృప్తి..
- మద్దతు కోసం హామీలిస్తున్నారంటూ ఆరోపణలు..

కొండాపూర్ విజన్ ఆంధ్ర ఆగస్టు 21: కొండాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవి వ్యవహారం కొండాపూర్ మండలంలో ఆసక్తికరంగా మారింది. అధ్యక్ష పదవికి ఓ వ్యక్తి పేరు తెరపైకి రావడంతో పలువురు గ్రామాల సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. తమకు మద్దతు ఇవ్వాలని సర్పంచులను బతిమిలాడడంతో పాటు, ఆర్థికంగా అండగా ఉంటానని దొంగ హామీలు ఇస్తూ మభ్యపెడుతున్నారని కొందరు సర్పంచులు ఆరోపిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలను సంబంధిత వ్యక్తి ఖండించే అవకాశం ఉంది. సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచుల సమస్యలను సమన్వయం చేసే కీలక బాధ్యత అని, అందువల్ల అందరి ఆమోదంతో సమర్థుడైన వ్యక్తిని ఎంపిక చేయాలని పలువురు సర్పంచులు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. సదరు వ్యక్తికి సర్పంచుల ఫోరం




అధ్యక్ష పదవి ఇస్తే కొండాపూర్ మండలం ఆగమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అంటూ కొందరు సర్పంచులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. అయితే అధ్యక్ష పదవికి సంబంధించిన వ్యవహారంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. సర్పంచుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయంతో ఫోరం అధ్యక్షుడిని ఎంపిక చేస్తారా, లేక పోటీ కొనసాగుతుందా అనేది వేచి చూడాల్సి ఉంది.

## బౌరంపేట్లో 'దివ్య వ్యర్థాల' సేకరణ

- ఆలయంలో ప్రత్యేక సేకరణ కేంద్రం ఏర్పాటు
- ఉదయం 8 గంటల్లోపు పూజా సామగ్రిని తీసుకురావాలని భక్తులకు విజ్ఞప్తి

బౌరంపేట్, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవిస్తూ.. దేవాలయ పరిసరాలు, జల వనరులను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో బౌరంపేట్లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద 'దివ్య వ్యర్థాల సేకరణ కార్యక్రమం' నిర్వహించనున్నారు. దుండిగల్ సర్కిల్––59 ఆధ్వర్యంలో ఆగస్టు 22, శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 8 గంటలకు విసర్జన పూజ నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులు పూజా కార్యక్రమాలకు సంబంధించిన దివ్య వ్యర్థాలను ఉదయం 8 గంటల్లోపు సేకరణ కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. పవిత్ర వస్తువులు, పాత దేవతా చిత్రపటాలు, పూజా సామగ్రి తదితరాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రత్యేక సేకరణ కేంద్రంలో భక్తితో సమర్పించాలని కోరారు. తడి, పొడి వ్యర్థాలు వేర్వేరుగా

భక్తులు తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరణ కేంద్రంలో వేయాలని మున్సిపల్ సిబ్బంది విజ్ఞప్తి చేశారు. పూజా సామగ్రిని సాధారణ చెత్తతో కలపకుండా బాధ్యతాయుతంగా అందించడం ద్వారా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు.



**పర్యావరణ పరిరక్షణకు చేయూత**

పూజా సామగ్రి, పాత చిత్రపటాలు తదితరాలను నదులు, చెరువులు, కాలువల్లో పడేయడం వల్ల జల వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆధ్యాత్మిక విశ్వాసంతో పాటు పర్యావరణ పరిరక్షణలోనూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బౌరంపేట్ పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దుండిగల్ సర్కిల్––59 డిప్యూటీ కమిషనర్ కోరారు.

# నీట్ (పీజీ) పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**- కలెక్టర్ భవేష్ మిశ్రా**



నిజామాబాద్, ఆగస్టు 21 :(విజన్ ఆంధ్ర )ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్(పీ.జీ) పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. ఈ నెల 30న జరుగనున్న నీట్ (పీజీ)–2026 పరీక్షను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిలాలో నీట్(పీ.జీ) పరీక్షకు 265 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అర్సపల్లిలోని ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ లో 175 మంది, మల్లారంలోని షిఫ్ట్ టెక్నాలజీస్ సెంటర్ లో 90 మంది పరీక్షకు హాజరవుతారని కలెక్టర్ వివరించారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

కాగా, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని నీట్(పీ.జీ) పరీక్ష నిర్వహణలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రూ.96 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**చింతల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**-రంగనగర్‌లో రూ.60 లక్షలతో స్టామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం**

**-దుర్గయ్యనగర్‌లో రూ.36 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**

**-ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి**

**-అభివృద్ధి నిధుల మంజూరుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చింతల్ పరిధిలోని రంగనగర్, దుర్గయ్యనగర్ కాలనీల్లో రూ.96 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రంగనగర్‌లో రూ.60 లక్షల అంచనా వ్యయంతో స్టామ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి, దుర్గయ్యనగర్‌లో రూ.36 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. వర్షాకాలంలో వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, కాలనీల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచేందుకు ఈ పనులు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, గతంలో తాను చేపట్టిన పలు అభివృద్ధి పనులు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**మంచినీటి సమస్యపై దృష్టి**

అనంతరం రంగనగర్, దుర్గయ్యనగర్ కాలనీలకు చెందిన ప్రజలు తమ స్థానిక సమస్యలను శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా సమయం తక్కువగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నీటి విడుదల సమయాన్ని పొడిగించాలని కోరారు. దీనిపై స్పందించిన శ్రీశైలం గౌడ్ స్థానిక జలమండలి అధికారులతో మాట్లాడి, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మధు, లక్ష్మణ్, నాగరాజు, అఖిల్ గౌడ్, సాయి యాదవ్, అనంత్ రావు, పద్మ, లాల్ మేస్త్రి, దుర్గయ్యనగర్ కాలనీ అధ్యక్షుడు సురేష్, అక్బర్, నాగేశ్వరరావు, షేక్ మీర్, రూప, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

వరుసైన జాఫర్గఢ్ మండలం కూనూరు గ్రామానికి చెందిన కలకోట శ్రీకాంత్ తో కలిసి ద్విచక్ర వాహనంపై నమిలిగొండ వైపుగా, మైనారిటీ పాఠశాల సమీపంలోని పెద్ద చెరువు కట్ట వైపు తిరుగుతున్న సమయంలో జఫర్గడ్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ వైపు వస్తున్న లారీ ఒక్కసారిగా ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అశ్రిత్ లారీ టైరు కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీకాంత్ కు కాలు, పక్కటెముకలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి గాదె దశరథం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి వేణు తెలిపారు.

# క్రమశిక్షణతో మెలగడమే విజయానికి తొలిమెట్టు

**- విద్యార్థులకు సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మత్తు పదార్థాలపై పోలీసుల అవగాహనలి**

**- మరిపెడ సిఐ పవన్ కుమార్**

మరిపెడ , విజన్ ఆంధ్ర : విద్యార్థులు క్రమశిక్షణతో మెలగడం విజయానికి తొలిమెట్టు అని మహబూబాబాద్ జిల్లా మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్ అన్నారు. విద్యార్థులు మంచి నడవడిక, నైతిక విలువలు అలవర్చుకుని, నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని, యువత తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగం చేసుకుంటే దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించగలరని పేర్కొన్నారు.

మహబూబాబాద్ జిల్లా మరిపెడ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కాలేజీ మరియు పాఠశాల విద్యార్థులకు మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్, ఎస్సై గండ్రాతి సతీష్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలు, నైతిక ప్రవర్తన తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐ పవన్ కుమార్, ఎస్సై సతీష్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి ప్రస్తుత సమాజంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో ఆన్‌లైన్‌లో పరిచయాలు పెంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.

అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో వేగ నియంత్రణ, హెల్మెట్ వినియోగం, ఇతర రహదారి భద్రతా నిబంధనలను పాటించాలని, నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలను కోల్పోయే పరిస్థితులు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు.

**– మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని పోలీసులు వివరించారు. చెడు స్నేహాలు, మత్తు పదార్థాల అలవాటు, సోషల్ మీడియా ప్రభావం, కోపం, ఆవేశం, తప్పుడు నిర్ణయాలు వంటి అంశాలు కొన్నిసార్లు యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నేర ప్రవృత్తి వైపు వెళ్లవద్దని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

**– ఇటీవల జరిగిన ఘటనలను ఉదాహరణగా వివరిస్తూ**

ఈ మధ్యకాలంలో చోటుచేసుకున్న ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య ఘటన, విజయనగరంలో కుమారుడి చేతిలో తల్లి హత్యకు గురైన ఘటన, ఇటీవల కేరళలో 13 ఏళ్ల బాలిక ప్రియుడి చేతిలో తాత హత్యకు గురైన ఘటన వంటి సంఘటనలను ఉదాహరణగా తీసుకుని విద్యార్థులకు నేరాల తీవ్రతను పోలీసులు వివరించారు. ఇలాంటి ఘటనలకు దారితీసే కారణాలను విశ్లేషిస్తూ.. కోపాన్ని నియంత్రించుకోలేకపోవడం, చెడు స్నేహాలు, మత్తు పదార్థాల ప్రభావం, నైతిక విలువలు లోపించడం, ఆవేశపూరిత నిర్ణయాలు, కుటుంబ సభ్యులతో సరైన అనుబంధం లేకపోవడం వంటి అంశాలు వ్యక్తులను తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని వివరించారు.

పిల్లలు చిన్న వయస్సులోనే నేర ప్రవృత్తికి గురికాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని పోలీసులు సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు దానిని దాచిపెట్టకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

**– తల్లిదండ్రులకు పోలీసుల సూచనలు**

పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని పోలీసులు సూచించారు. పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారు, వారి ఆన్‌లైన్ కార్యకలాపాలు ఎలా ఉన్నాయి, చదువు పట్ల ఆసక్తి తగ్గుతుందా, ప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పులు వస్తున్నాయా అనే అంశాలను తల్లిదండ్రులు గమనించాలన్నారు. పిల్లలను కేవలం మందలించడం కాకుండా వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు.

**-విద్యార్థులే దేశ భవిష్యత్తు**

ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన దేశం భారతదేశమని సీఐ పవన్ కుమార్ పేర్కొన్నారు. ఇంతటి భారీ యువశక్తి దేశానికి ఎంతో విలువైనదని, ప్రస్తుతం విద్యార్థులుగా ఉన్నవారే రేపటి దేశ భవిష్యత్తును నిర్ణయించే స్థాయికి చేరుకుంటారని తెలిపారు. అందువల్ల ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలు, బాధ్యత, దేశభక్తి, మానవతా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

విద్యార్థులు తమ లక్ష్యాలను ముందుగానే నిర్ణయించుకుని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, చదువుపై దృష్టి సారించాలని పోలీసులు మోటివేషన్ ఇచ్చారు. జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ఆవేశానికి లోనుకాకుండా, మంచి మార్గంలో పరిష్కారం కోసం ప్రయత్నించాలని సూచించారు.

విద్యార్థుల భద్రత, భవిష్యత్తు, నైతిక విలువలను దృష్టిలో ఉంచుకుని పోలీసు అధికారులు స్వయంగా విద్యాసంస్థలకు వచ్చి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు, నేరాలకు దూరంగా ఉండేందుకు, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ్మోహన్, వైస్ ప్రిన్సిపాల్ రాజకుమార్,పీఈటీ బాలు మహేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# గురువులపై దాడులు - మన భవిష్యత్తుపై దాడి

**- కొండమల్లేపల్లి ఘటన ఒక హెచ్చరిక**

**- ప్రజ్ఞ వికాస్ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర**

**- ట్రస్మా గౌరవాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 21 : కొండమల్లేపల్లి ఘటన ఒక హెచ్చరిక అని ఏం జరుగుతోంది?రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక భయంకరమైన ట్రెండ్ మొదలైంది.క్రమశిక్షణ చెప్పినందుకు, మార్కులు తగ్గించినందుకు, క్లాస్ లో ఫోన్ లాక్కున్నందుకు,గురువుల మీదనే విద్యార్థులు, తల్లిదండ్రులు చెయ్యి చేసుకుంటున్నారని ఇలాంటి ఘటనలు చాలా ప్రమాదకరమని విద్యార్థులపై తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ప్రజ్ఞ వికాస్ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ట్రాస్మా అధ్యక్షులు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పరాకాష్ట ఏమిటంటే,నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో తనకు అక్షరం నేర్పిన ప్రిన్సిపల్ రూపారెడ్డిని ఒక 10వ తరగతి విద్యార్థి డబ్బు కోసం దారుణంగా హత్య చేశాడు.ఇది హత్య కాదు గురుపరంపర మీద జరిగిన దాడి అన్నారు.

ఎందుకు ఇలా జరుగుతోంది?

మొదటి కారణం తల్లిదండ్రుల మనస్తత్వం నా బిడ్డను ఎవరూ తాకకూడదు,ఏమీ అనకూడదు,గురువు ప్రేమతో మందలిస్తేనే పోలీస్



స్టేషన్ కు వెళ్తున్నారన్నారు.రెండవ కారణం,తప్పుడు అవగాహన సమాచార హక్కు చట్టం వచ్చాక క్రమశిక్షణ,కొట్టడం అనే భయంతో గురువు కూడా పిల్లవాడిని అదగడానికి భయపడే పరిస్థితి వచ్చిందన్నారు.ఫలితం క్రమశిక్షణ లేని తరం మూడవ కారణం విషపు తెరలుటీవీ , రీల్స్ , వెబ్ సిరీస్ లలో హింసనే హీరోయిజంగా చూపిస్తున్నారని,పిల్లల మనసులో ప్రతీకారం అనే విత్తనం నాటుతున్నారన్నారు.

పరిష్కారం ఏమిటి?

తల్లిదండ్రులారా! గురువు మందలిస్తే శత్రువుగా చూడకండి,మీ బిడ్డ భవిష్యత్తును శిల్పం చేస్తున్న ఆచారిగా చూడలన్నారు.పాఠశాలలో క్రమశిక్షణ అంటే భయం కాదు. ప్రేమతో కూడిన కౌన్సెలింగ్, నైతిక విలువల తరగతులు కావాలన్నారు.మీడియా హింసను టీఆర్పి కోసం వాడవద్దని,ఒక గురువు వంద మంది జీవితాలను మార్చిన కథను చూపించాలన్నారు.

ప్రభుత్వం ఉపాధ్యాయులకు భద్రత ఇవ్వాలని అప్పుడే వారు నిర్భయంగా దేశానికి పౌరులను తయారు చేస్తారన్నారు.

నా మాట... నా బాధ్యత

పిల్లలకు చదువుతో పాటు నైతిక విలువలు, మానవత్వం, కరుణ, ఆత్మనిగ్రహం అవసరమని విద్య ఉపాధిని ఇవ్వాలని,ధమ్మం జీవించడం నేర్పాలన్నారు.గురువు లేని ఊరు ఊరు కాదు విద్యార్థుల భవిష్యత్తు లేని దేశం దేశం కాదు, గురువుల గౌరవం క్షీణిస్తే,దేశం క్షీణిస్తుందన్నారు.ఈ వారం మన అన్ని అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా గురువుల గౌరవ వారంగా ప్రకటిద్దాం అన్నారు.ఈ సమాజానికి ఇప్పుడు మార్కుల కంటే గురుభక్తి అవసరమని ఈ సందేశం ప్రతి గురువు ఇంటికి, ప్రతి తల్లిదండ్రులకు,ఫోన్ కు సమాచారం వెళ్లాలన్నారు.

---

## ప్రతిఫలాన్ని ఆశించకుండా నిస్వార్థ సేవ

## రక్తదానం చేసేవారు కంటికి కనిపించని దేవుళ్ళు

**రామచంద్రపురం గ్రామానికి చెందిన జేరిపోతుల**

**శ్రావణ్ కుమార్ 53 సార్లు రక్తదానం చేశాడు**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 21 : రక్త దానం అనేది మనిషి చేసే అన్ని దానాల కంటే గొప్పది, ఇది ప్రాణాలను రక్షించే అమూల్యమైన సేవ, రక్తదానం చేసే ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు,రక్తం అవసరమైన చోట ఎవరో చెబితే తెలుసుకొని తన పేరు ఊరు కూడా చెప్పకుండా ఎవరో తెలియకుండా రక్తం దానం చేసి వెళ్ళిపోతారు, నిస్వార్థ సేవ ప్రతిఫలాన్ని ఆశించకుండా తన రక్తాన్ని పంచుతారు. అలాంటి రక్త దానాలు చేసే వారిలో మన ప్రాంతానికి చెందిన సిద్దిపేట జిల్లా కోహెడ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన జేరిపోతుల రాములు పోచవ్వలకు ముగ్గురు సంతానంలో రెండవ కుమారునిగా జేరిపోతుల శ్రావణ్ కుమార్ వయస్సు 31 సంవత్సరాలు చిన్నతనం నుండి సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడం తన అలవాటుగా మార్చుకున్నాడు.అదే స్ఫూర్తితో జేరిపోతుల శ్రవణ్ ఇప్పటివరకు 53 సార్లు రక్తదానం చేశాడు.ఆపదలో ఉన్న బాధితులకు 53 సార్లు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడి ఆదుకున్నారు.ఈ సందర్భంగా రక్తము కొరకై ఆపదలో ఉన్న బాధితులు ఎక్కడి నుంచి ఫోన్ చేసినా నేనున్నానంటూ క్షణాల్లో చేరుకుని రక్తదానం చేయడం ప్రజల ప్రాణాలను కాపాడడం తన బాధ్యతగా భావిస్తున్నాడు. కుల మత ప్రాంత భేదాలు చూడకుండా ఆపదలో ఉన్న మనిషి ప్రాణాలు మాత్రమే కాపాడాలంటూ రక్తం దానం చేసి ప్రాణదాతగా నిలుస్తున్నాడు,రక్తదానం చేయడం అంటే మనలోని కొంత భాగాన్ని పంచుతూ ఎదుటి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించడం రక్తదాతలు ఈ సమాజానికి నిజమైన హీరోలని గ్రామస్తులు శ్రావణ్ స్నేహితులు, బంధువులు అభివర్ణించారు. 53 సార్లు రక్తదానం చేసి సమాజానికి సేవ చేస్తున్న శ్రావణ్ ను పలువురు కొనియాడుతూ ప్రాణాలు పోతున్న సమయంలో రక్తదానం చేసే కంటికి కనిపించని దేవుడన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఎంతోమందికి రక్తదానం చేస్తూ ప్రాణాలు కాపాడాలని ఆయురారోగ్యాలతో బాగుండాలని సమాజానికి గొప్ప స్ఫూర్తిదాయకంగా నిలువాలని గ్రామస్తులు పలువురు కోరారు.



## కాలనీలకు కొత్త కళ.. రోడ్లకు నిధుల వెల్లువ

**- రూ.2.49 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- రంగారెడ్డి నగర్ డివిజన్‌లో ఐదు ప్రాంతాల్లో సీసీ రోడ్లు**

**- ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆరా**

**- కుత్బుల్లాపూర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం**




కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ మరో ముందడుగు పడింది. 127-రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఐదు కాలనీల్లో రూ.2.49 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఇందిరాగాంధీ నగర్‌లో రూ.48 లక్షలు, గురుమూర్తి నగర్‌లో రూ.29 లక్షలు, గిరి నగర్‌లో రూ.90 లక్షలు, రంగారెడ్డి నగర్‌లో రూ.60 లక్షలు, పంచశీల కాలనీలో రూ.22.70 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను చేపట్టనున్నారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే ఆయా కాలనీల్లో పాదయాత్ర నిర్వహించి స్థానికులతో మాట్లాడారు. ప్రజలకు అందుతున్న మౌలిక వసతులపై ఆరా తీయడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అభివృద్దే లక్ష్యంగా..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా గత 12 ఏళ్లుగా కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల మార్పు, తాగునీటి సరఫరా పెంపు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. కాలనీల్లో ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చింతల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్పందన, ఏసీపీ గిరి ప్రసాద్, సీఐ శ్రీనివాస్ రావు, వాటర్ వర్క్స్ డీజీఎం వికాస్, ఏఈ అభిరామ్, మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌తో పాటు స్థానిక నాయకులు ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, ఎర్వ సాయికిరణ్ (బంటి), గౌసుద్దీన్, ఇబ్రహీం, సురేష్ గౌడ్, సంపత్, సాయి నేత, ఆంజనేయులు, నాగార్జున, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గజ్వేల్ నియోజకవర్గం, 21 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఈ స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేపడుతోందని తెలిపారు. గతంలో రేషన్ కార్డులు లేక అనేక మంది పేద ప్రజలు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను మరియు సమస్యను సకాలంలో గుర్తించిన ప్రభుత్వం, కొత్తగా అత్యాధునిక స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేసి పంపిణీ చేయడం చాలా సంతోషకరమైన విషయమని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం



అందిస్తున్న ఈ స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు సౌలభ్యంగా సేవలు అందుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీపీటీ మఠం శివ కుమార్ ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు, వార్డు సభ్యులు కొంతం రాంచంద్రం, వీరబత్తిని నవనీత, కుమార్, విద్యా, కమిటీ అధ్యక్షులు కొంతం కృష్ణంరాజు, డీలర్ దేవసాని బలరాం, బోండ్ల కనకయ్య, గూండ్రు స్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోటా కింద ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పరిశీలన..

కుకునూరుపల్లి, ఆగష్టు 21,విజన్ ఆంధ్ర :మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోటా కింద మంజూరైన లబ్ధిదారుల అర్హతలను శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా దరఖాస్తుదారుల ఇళ్ల పరిస్థితి, కుటుంబ వివరాలు, ఇంటి స్థలం తదితర అర్హతలను నిర్ధారిస్తున్నామని నోడల్ ఆఫీసర్, ఎంపిఓ గోవింద రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటా కింద ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులందరికి ఇళ్ల మంజూరు చేసి, పారదర్శకంగా నిర్మాణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, వార్డు సభ్యులు గడ్డం నరేష్, మాజీ ఎంపీటీసీ భూములు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కొంతం రాజు, రఘుపతి, లక్ష్మణ్ గౌడ్, చొప్పదండి సంతోష్, కొంతం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ పరిధిలో ఫ్రైడే డ్రైడే పరిశీలించిన ఆర్మూర్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవీందర్..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెరికిట్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని శుక్రవారం ఆర్మూర్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవీందర్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీ గా నిర్వహించాలని డెంగ్యూ జ్వరం వ్యాప్తి చెందె విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు సిబ్బంది రిజిస్టర్ లను తనిఖీ చేశారు ఇంటి పరిసరాలలో నీటినిల్వలను వారానికంటే ఎక్కువ రోజులు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు ఇంటి పరిసరాలలో పనికిరాని వస్తువులు కొబ్బరి బొండాలు పాత కుండలు పాత టైర్లు వంటి వాటిని ఇంటి వద్ద ఉంచుకోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్ వాణిశ్రీ ఆశా కార్యకర్తలు కవిత నర్సవ్వ సంతోష్ పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గజ్వేల్ నియోజకవర్గం, 21 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఈ స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేపడుతోందని తెలిపారు. గతంలో రేషన్ కార్డులు లేక అనేక మంది పేద ప్రజలు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను మరియు సమస్యను సకాలంలో గుర్తించిన ప్రభుత్వం, కొత్తగా అత్యాధునిక స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేసి పంపిణీ చేయడం చాలా సంతోషకరమైన విషయమని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు సౌలభ్యంగా సేవలు అందుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీపీఓ మఠం శివ కుమార్ ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు, వార్డు సభ్యులు కొంతం రాంచంద్రం, వీరబత్తిని నవనీత, కుమార్, విద్యా, కమిటీ అధ్యక్షులు కొంతం కృష్ణంరాజు, డీలర్ దేవసాని బలరాం, బొండ్ల కనకయ్య, గూండ్రు స్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో వైభవంగా తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

### - తలకొక్కుల సేవలు అభినందనీయం : ఎన్.సి. రాజమౌళి

గజ్వేల్, 21 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం రోజున ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి రాజమౌళి, లయన్స్ క్లబ్ సభ్యులు, పద్మశాలి సంఘం నాయకులు మరియు స్థానిక పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై తలకొక్కుల లక్ష్మణ్‌కు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ తలకొక్కుల లక్ష్మణ్ తమ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ, సమాజంలో ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, సమాజంలో ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం తలకొక్కుల లక్ష్మణ్ కుమారులు



దుర్గాప్రసాద్, మధుసూదన్ మాట్లాడుతూ తమ తండ్రిగారి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు డాక్టర్ కుమారస్వామి, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు దేవదాస్,యువజన అధ్యక్షులు ప్రేమ్ కుమార్, లయన్ పరమేశ్వర్ చారి, ఎర్రం శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, మల్లేశం గౌడ్, రాజారాం, ఎల్లంరాజు వాసు, వెంకటేష్, శ్రీనివాస్, తలకొక్కుల లక్ష్మణ్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రబలుతున్న డెంగ్యూ వ్యాధులు, పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర ) మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు ఉండగా ఈ వర్షాకాలంలో దోమల ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ అధికారులు మరియు శానిటేషన్ అధికారులు మాత్రం వార్డులలో చెత్తాచెదారం మరియు డ్రైనేజీ నీటి నిలువలు ఉంచకుండా అధికారులు చేసే పనులను మర్చిపోయారని విమర్శలు తావు లేకపోలేదు.ఎందుకంటే ఈ వర్షాకాలంలో ఎక్కువగా డ్రైనేజీ లోను మరియు నీటి నిలువ ఉన్న వాటిలో దోమలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుంది కానీ కాలనీలలో ఫాగింగ్ మరియు బ్లీచింగ్ పౌడర్ డ్రైనేజీ తీయకపోవడం వలన దోమలు ఎక్కువగా వచ్చి ప్రజలపై దాడి చేస్తున్నయని. అధికారులు మాత్రం నిమ్మకు నిరుత్తినటువంటి పరిస్థితి ఉంది కాబట్టి భూపాలపల్లి జంగేడు కాకతీయ కాలనీలో రెండు డెంగ్యూ కేసులను నిర్ధారించినట్టు మెడికల్ అధికారులు తెలియజేశారు ఇప్పటికైనా మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి అన్ని వార్డులలో డ్రైనేజీ బ్లీచింగ్ పౌడర్ మరియు ఫాగింగ్ చేసి దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. కాకతీయ కాలనిలో మెడికల్ టీమ్ పరీక్షలు జరిపిన వారిలో సుధాకర్ ఎపిడమిక్ టీం రమేశబాబు పరమేష్ గోపి సతీష్ హెల్త్ అసిస్టెంట్ శ్యామ్ ప్రసాద్ ఎఎన్ఎం చంద్రకళ ఆశ నిర్మల సానిటరీ ఇన్స్పెక్టరు దేవేందర్ లు పాల్గొని డెంగ్యూ కేసులను పరీక్ష లు జరిపి నిర్ధారించారు.

# ఉపాధ్యాయుల రక్షణకై కఠిన చట్టం చేయాలి...

- ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కు వినతిపత్రం...

ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా బోధన్ లో ఉ - పాధ్యాయుల భారీ నిరసన ర్యాలీ...

బోధన్, ఆగష్టు21 (విజన్ ఆంధ్ర) : ఉపాధ్యాయుల రక్షణకై కఠిన చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ బోధన్ డివిజన్ లోని కేజీ టూ పీజీ విద్యాసంస్థల యాజమాన్యాల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలోని ఓ పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్యకు నిరసనగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో కలిసి ట్రస్మా ప్రతినిధులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి బోధన్ లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మహాలక్ష్మి కల్యాణ మండపం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ విజయకుమారి కి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ మాట్లాడుతూ.. పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్య ఘటనపై పారదర్శకంగా, వేగంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, గుర్తింపు పొందిన పాఠశాలల



కరస్పాండెంట్లు, యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై బెదిరింపులు, దాడులు లేదా వేధింపులు జరిగితే తక్షణ స్పందన కోసం ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రైవేట్ పాఠశాలల భద్రతపై స్పష్టమైన భద్రతా మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రతినిధులు హరికృష్ణ, శ్రీనివాస్ రావు, జయప్రకాశ్, సురేష్, కృష్ణ మోహన్, సూర్య ప్రకాష్, మీర్ జావీద్ అలీ, శ్రీనివాస్ రాజు, వనిత, సంధ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ గట్టు మైసమ్మ తల్లి అమ్మవారి వార్షికోత్సవం...

బోధన్, ఆగష్టు 21 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని బురుదు గల్లీ లో గల శ్రీ గట్టు మైసమ్మ తల్లి అమ్మ వారి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా, ఘనంగా నిర్వహించారు. మహేంద్ర మేదరి సంఘం, కాలనీ వాసులు, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో మేదరి కులస్తులు, కాలనీవాసులు, సంఘసభ్యులు, మహిళలు, చిన్నారులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. కాలనీ వాసులు, పట్టణ ప్రజలందరూ ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, వానలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతులందరూ పాడి పంటలతో వర్ధిల్లాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తుల కొరకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీదోళ్ళ గంగాధర్, సీదోళ్ళ నాగేష్, సీదోళ్ళ రమేష్, దండు సాయిలు, దండు చిన్న సాయిలు, మల్లారం ప్రకాష్, మల్లారం శంకర్, కస్ప గంగాధర్, కస్ప లింగం, గుడుమల చక్రి, గుడుమల సతీష్, సీదోళ్ళ సాయిలు, బెల్లిడిగ ప్రశాంత్, జొగ్రిగల రవికుమార్, ఎడపల్లి సాయిలు, మహేంద్ర మేదరి సంఘ కులస్తులు, కమిటీ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ కమిటీలను ప్రకటించిన డీసీసీ అధ్యక్షుడు పట్టణ ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి శ్యామ్

బెల్లంపల్లి, ఆగస్టు 21 విజన్ ఆంధ్ర : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యేగడ్డం వినోద్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నూతన కమిటీలను డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ ప్రకటించారు. పట్టణ అధ్యక్షుడితో కలిసి నూతన కమిటీ సభ్యుల వివరాలను వెల్లడించారు. నూతనంగా నియమితులైన నాయకులు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని రఘునాథ్ సూచించారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి శ్యామ్ నియమితులయ్యారు. అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సెక్రటరీగా సాయి కిరణ్ ఎన్నికయ్యారు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## వంద పడకల ఆస్పత్రిలో రోగులపై ఇంత నిర్లక్ష్యమా?

- వంద పడకల ఆస్పత్రిలో రోగులపై ఇంత నిర్లక్ష్యమా?
- స్టాఫ్ నర్సుల దురుసు ప్రవర్తనపై రోగుల ఆగ్రహం..
- ఎమర్జెన్సీ వార్డులోనూ అదే పరిస్థితి...
- ఫోన్లలో రీల్స్ చూస్తూ కాలయాపన చేస్తున్నారంటూ ఆరోపణలు..
- చర్యలు తీసుకోవాలని డిమాండ్.

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 21 ( విజన్ ఆంధ్ర ) జిల్లా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్యం అందించాల్సిన సిబ్బంది తీరుపై భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రిలో తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చే రోగుల పట్ల కొందరు స్టాఫ్ నర్సులు దురుసుగా వ్యవహరిస్తున్నారని, వైద్యులు సూచనలు చేసినా పట్టించుకోకుండా విధుల సమయంలో సెల్‌ఫోన్లలో రీల్స్ చూస్తూ కాలయాపన చేస్తున్నారంటూ రోగులు, వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా ఎమర్జెన్సీ వార్డులో పరిస్థితి మరింత దారుణంగా ఉందని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వచ్చే రోగులకు తక్షణ వైద్యం, సిబ్బంది స్పందన అత్యంత కీలకమైనప్పటికీ, కొందరు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు వాపోతున్నారు. అత్యవసర సమయంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ప్రశ్నించిన రోగుల బంధువులతో దురుసుగా మాట్లాడటం వంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని చెబుతున్నారు.ప్రభుత్వ ఆస్పత్రి అంటేనే పేదలు, సామాన్య ప్రజలకు ప్రధాన ఆధారం. అలాంటి చోట రోగుల పట్ల నిర్లక్ష్యం లేదా అమర్యాదకర ప్రవర్తనకు తావుండకూడదని ప్రజలు అంటున్నారు. విధి సమయంలో సిబ్బంది సెల్‌ఫోన్ల వినియోగం, రోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆస్పత్రి ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను పరిశీలించాలని కోరుతున్నారు.ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఆస్పత్రి సూపరింటెండెంట్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, రోగుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఎమర్జెన్సీ సేవల్లో నిర్లక్ష్యానికి ఏమాత్రం అవకాశం లేకుండా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని కోరుతున్నారు.రోగి ప్రాణం కంటే రీల్స్ ముఖ్యమా? అన్న ప్రశ్న ఇప్పుడు భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రి తీరుపై ప్రజల్లో వినిపిస్తోంది. అధికారులు స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## పోటెత్తిన భక్తజనం

చిలిపిచేడ్ ఆగస్టు 21 విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం పరిధిలోని చిట్కుల్ గ్రామ శివారులో గల మంజీరానది తీరాన వెలిసిన శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం నాడు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ ఈ శుక్రవారం శ్రావణమాసంలో వచ్చిన రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజు కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉందని అధిక సంఖ్యలో మహిళామణులు రాష్ట్రంలోని వివిధ ప్రదేశాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకుని వారి వారి మొక్కులు చెల్లించుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారని అన్నారు.

# పాలిటెక్నిక్ లను శక్తిలో చేర్చితే ప్రైవేట్ జోక్యం పెరుగుతుంది

- బూరం అభినవ్, ప్రిన్సిపాల్, రాజగోపాల పేట పాలిటెక్నిక్
- ఐదో రోజూ కొనసాగిన నిరసనలి
- నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులతో పాలిటెక్నిక్ విద్య పరిరక్షణకు నినాదాలు

నంగునూరు మండలం ఆగస్టు 21 విజన్ ఆంధ్ర : పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో చేర్చితే ప్రైవేట్ రంగం జోక్యం పెరిగి ఇంజినీరింగ్ విద్యా ప్రమాణాలు దెబ్బ తింటాయని రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ అభినవ్ తెలిపారు. ఫీజులు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. షార్ట్ టర్మ్ కోర్సులతో విద్యా నాణ్యత తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిణామాలతో విద్యార్థులు, ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందని, ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

తెలంగాణ పాలిటెక్నిక్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీ--పీజేఏసీ) పిలుపు మేరకు, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను శక్తిలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాజగోపాల్‌పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ వద్ద సిబ్బంది గురువారం ఐదో రోజు నిరసన చేపట్టారు.

మధ్యాహ్న భోజన విరామ సమయంలో సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి, చేతిలో నినాదాల ఫలకాలు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. “పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి.. శక్తిలో విలీనాన్ని నిలిపివేయాలి” అంటూ నినాదాలు చేశారు.




ఈ సందర్భంగా టీ--పీజేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు ఉన్న ప్రత్యేకత, స్వయం ప్రతిపత్తిని కాపాడాలని డిమాండ్ చేశారు. విలీన ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. పాలిటెక్నిక్ విద్య, విద్యార్థుల భవిష్యత్తు, సిబ్బంది ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుత నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

“పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి -- శక్తిలో విలీనాన్ని నిలిపివేయాలి.” అని డిమాండ్ చేశారు. రాజేశ్, సయ్యద్ షాహబాజ్, పాతూరి శ్రీనివాస రెడ్డి, రాజమౌళి,

కవిత, జ్యోతి, వైదేహి, దీపిక, సంతోష్, కిషోర్, నవీన్, కమల్ అహ్మద్, మంజుల, వాణి, భాగ్యలక్ష్మి, బాలమణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జిజ్ఞాస ప్రాజెక్ట్ ప్రదర్శనల్లో గజ్వేల్ విద్యార్థుల ప్రతిభ

గజ్వేల్, 21 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిజ్ఞాస ప్రాజెక్ట్ ప్రదర్శనలకు మూడు విభాగాల్లో ఎంపికై తమ ప్రతిభను చాటారు. మైక్రోబయాలజీ, గణిత శాస్త్రం, చరిత్ర విభాగాల్లో విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ రాష్ట్ర స్థాయి ప్రదర్శనల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు తమ ప్రాజెక్టులను విస్తృత వేదికపై ప్రదర్శించే అవకాశం లభించడం తో పాటు, ఇతర కళాశాల విద్యార్థులతో తమ ఆలోచనలు పంచుకునే అవకాశం, కొత్త విషయాలను తెలుసుకునే విలువైన అనుభవం లభించింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పరిశోధన దృక్పథం, సృజనాత్మకత మరియు ప్రదర్శనా నైపుణ్యాలను పెంపొందించడానికి దోహదపడింది. రాష్ట్రస్థాయి జిజ్ఞాస ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ జాయింట్ డైరెక్టర్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులను రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు సిద్ధం చేయడంలో మైక్రోబయాలజీ విభాగం సూపర్‌వైజర్ శ్రీ రమణారెడ్డి, గణితశాస్త్ర విభాగం సూపర్‌వైజర్ డా. కె. సరోజ, చరిత్ర విభాగం సూపర్‌వైజర్ డా. పి. జయరాజు కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనితా అబ్రహాం రాష్ట్రస్థాయి ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులను, వారికి మార్గనిర్దేశం చేసిన సూపర్‌వైజర్లను అభినందించారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయొద్దు

- వాసరి యాదమల్లు, బీజేపీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి

నంగునూరు మండలం ఆగస్టు 21 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాలిటెక్నిక్ లు గ్రామీణ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందిస్తున్నాయని చెప్పారు. తరగతి తర్వాత తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అభ్యసించే గ్రామీణ, మధ్యతరగతి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ముఖ్యమైన అవకాశాలను అందిస్తున్నాయన్నారు. వాటి ప్రత్యేకతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. విలీనంతో విద్యార్థుల డిప్లొమా విద్య, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, ఉన్నత విద్యా అవకాశాలు, అధ్యాపకుల ఉద్యోగ భద్రతపై అనిశ్చితి ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఆధునిక నైపుణ్య శిక్షణ అందించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని చెప్పారు. అయితే పాలిటెక్నిక్‌లను విలీనం చేయడం కాకుండా రెండు వ్యవస్థల మధ్య అనుసంధానం పెంచి విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని వాసరి యాదమల్లు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేస్తే వలు అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాల్సి ఉంటుందని యాదమల్లు అభిప్రాయపడ్డారు. డిప్లొమా కోర్సుల గుర్తింపు, సిలబస్,



పరీక్షా విధానం, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సదుపాయాలు, డిప్లొమా తర్వాత బీటెక్ ప్రవేశ అవకాశాలు ఎలా ఉంటాయన్నది స్పష్టం చేయాలన్నారు. అధ్యాపకుల సర్వీస్ నిబంధనలు, పదోన్నతులు, బదిలీలు, ఉద్యోగ భద్రత, వేతనాలు, అర్హత ప్రమాణాలు, అకడమిక్ స్వయం ప్రతిపత్తి వంటి అంశాలపై ఆందోళన నెలకొందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు ఉన్న భూములు, భవనాలు, ప్రయోగశాలలు, వర్క్‌షాప్‌లు, పరికరాలు వంటి ప్రజా ఆస్తుల యాజమాన్యం, వినియోగం, భద్రతపై పారదర్శక విధానం ఉండాలని చెప్పారు. ఈ విషయాలపై స్పష్టత లేకుండా హఠాత్తుగా పునర్వ్యవస్థీకరణ చేపట్టడం విద్యా రంగంలో అనిశ్చితికి దారితీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

# అక్రమ కేసులపై భగ్గుమన్న బీఆర్ఎస్ నాయకులు

## - ప్రత్యర్థులపై తీవ్ర ధ్వజం

నాగర్‌కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) ఆగస్టు 21 శుక్రవారం : నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులపై ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పలు అంశాలపై అధికార పార్టీని నిలదీశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు తిమ్మాజిపేట్ పాండు మాట్లాడుతూ...ప్రతిపక్ష నాయకులు శాంతియుతంగా నిరసనలు, ప్రజా సమస్యలపై కార్యక్రమాలు నిర్వహిస్తే పోలీసులను అడ్డుపెట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల పట్ల పోలీసులు సమానంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. మర్రి జనార్దన్ రెడ్డి అభివృద్ధి ప్రదాత

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్‌కు జిల్లా హోదా, ఎస్పీ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, మెడికల్ కాలేజీ వంటి ముఖ్యమైన సంస్థలు, అభివృద్ధి పనులు ఆయన హయాంలోనే సాధ్యమయ్యాయని తెలిపారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో మినీ ట్యాంక్‌బండ్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టి పట్టణ రూపురేఖలను మార్చిన ఘనత మర్రి జనార్దన్ రెడ్డి దేనని అన్నారు. భూదందాలు, అవినీతిపై ప్రశ్నల వర్షం

స్థానిక ప్రత్యర్థి నాయకులు గతంలో ఎక్కడ ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న భూవ్యవహారాలు, ఇసుక, నల్లమట్టి అక్రమ రవాణా, మైనింగ్ కార్యకలాపాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. గగ్గలపల్లి రెవెన్యూ శివారులో భూముల కొనుగోలు వ్యవహారాలు, తెల్కపల్లిలో రియల్ ఎస్టేట్ వ్యాపారికి సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను ప్రభుత్వం, సంబంధిత నాయకులు ప్రజల ముందుంచాలని అన్నారు.

మీరు చేస్తే సంసారం.. ఎదుటివారు చేస్తే వ్యభిచారమా? అధికార పార్టీ నాయకుల ద్వంద్వ వైఖరిని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే విమర్శలు చేయడం, అదే సమయంలో అధికార పార్టీకి చెందిన వారు చేసే కార్యక్రమాలపై పోలీసులు భిన్నంగా వ్యవహరించడం సరికాదన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ?2,500 ఇస్తామని హామీ ఇచ్చి, కల్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలకు తులం బంగారం ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో వాటిని నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఈ పథకాలపై కోర్టులో కేసులు దాఖలైనప్పటికీ ప్రభుత్వం సకాలంలో తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. పథకాల అమలుకు సంబంధించిన రాజ్యాంగ, న్యాయపరమైన అంశాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ నల్లగంటి వెంకటయ్య, ఆకునెల్లికుదురు సర్పంచ్ బాల వెంకటయ్య, మాజీ సర్పంచులు బొడ్డు వెంకట రమణ, రామకృష్ణ రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఐతోల్ లక్ష్మయ్య, నగేష్ చారి, ఆలూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జగదాంబ సేవాలాల్ మందిరం నిర్మాణానికి టెండర్ ఆమోదం



కుబీర్, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): కుబీర్ మండలంలోని రంగశివుని తండా--2 గ్రామంలో శ్రీ జగదాంబ సేవాలాల్ మందిరం నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్ ఆమోదం కాపీని ముథోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా త్వరలోనే మందిరం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. అలాగే తానూరు మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణ పనులకు కూడా టెండర్ ఆమోదం లభించిందని, ఆ పనులను సైతం త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

మందిరాల నిర్మాణాలకు టెండర్ ఆమోదం లభించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, ముథోల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ జి. విఠల్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెట్టు లక్ష్మి, తండా--2 ఉపసర్పంచ్ విశ్వనాథ్, కదం దిగంబర్ పాటిల్, మాజీ సర్పంచ్ రామ్, వర్కరి సాయినాథ్, కదం సురేష్ పాటిల్, మోరే రాంచందర్ పాటిల్, మధుకర్, మారుతి, రాథోడ్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలి..కొండు బానేష్



బెల్లంపల్లి ఆగస్టు 21 విజన్ ఆంధ్ర : ఏఐవైఎఫ్ తాండూర్ మండల 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కొండు బానేష్ పిలుపునిచ్చారు.

ఈ నెల 22న తాండూర్ మండల కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

1959 నుంచి ఏఐవైఎఫ్ యువత సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. నిరుద్యోగ యువతకు షూరిటీ లేకుండా బ్యాంకు రుణాలు అందించాలని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ భృతిని వెంటనే అందించాలని కోరారు.

యువత సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటాలు నిర్వహించేందుకు మహాసభల్లో తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.

# గాదిగూడలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

గాదిగూడ, ఆగస్టు 21(విజన్ ఆంధ్ర):మండలంలోని పలు రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రేషన్ షాపుల సేల్స్‌మెన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ఐ అనుసూయ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిడాం వామన్, మాజీ మండల అధ్యక్షుడు గేడాం పరుశురాం, కనక పాండు, కోటనక్ కిష్టు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అవసరమైన నిత్యావసర సరుకులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రేషన్ షాపుల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేడు నిజామాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన

## ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

నిజామాబాద్, ఆగస్టు 21 :(విజన్ ఆంధ్ర )తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం నిజామాబాద్ లో పర్యటించనున్నారు. ఉదయం 7.00 గంటలకు నాగారంలోని నిర్మితి కేంద్రం వద్ద హౌసింగ్ టవర్స్ నిర్మాణం కోసం స్థల పరిశీలన జరపనున్నారు. అనంతరం 43వ డివిజన్ పాములబస్తీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో భేటీ కానున్నారు. ఉదయం 10.00 గంటలకు రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేయనున్నారు. అక్కడి నుండి గూపన్ పల్లికి చేరుకొని తహసిల్దార్ కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అదేవిధంగా దుబ్బ ప్రాంతంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 11.45 గంటల ప్రాంతంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)కు చేరుకుని హౌసింగ్, రెవెన్యూ అంశాలపై నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

ఈ నేపథ్యంలో మంత్రి పర్యటనను పురస్కరించుకుని కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. అంతకుముందు మంత్రి పర్యటించనున్న ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి, అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు,ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్ తదితరులు ఉన్నారు.

# శక్తి, జీవో నెంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలి

**పాలిటెక్నిక్ కళాశాలల స్వయం ప్రతిపత్తిని కాపాడాలి - చలో సెక్రటేరియట్ ను అక్రమ అరెస్టులను చేదిస్తూ ముట్టడిం- యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి,**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శక్తి విభాగం జీవో నెంబర్ 97 ను తక్షణమే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ కళాశాలల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని డిమాండ్ చేస్తూ,భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ నిర్వహించడం జరిగింది. ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు అరెస్టు చేస్తున్నప్పటికీ అక్రమ అరెస్టులను చేదిస్తూ ఈరోజు విజయవంతంగా ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు.

రాష్ట్రప్రభుత్వం విద్యారంగంపై ఎలాంటి అవగాహన లేకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకొని విద్యార్థులను ఆందోళన గురి చేయడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా శక్తి జీవో నెంబర్ 97 వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని, దీనిపై తక్షణమే ప్రభుత్వ స్పందించాలని డిమాండ్ చేశారు. మంత్రి స్పందిస్తూ మాట్లాడడం స్వాగతిస్తున్నామని, కానీ మాటల వరకే పరిమిత కాకుండా ఆచరణలో రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాల సమస్యలను పరిష్కరించకుండా కేవలం పత్రిక ప్రకటనకు పరిమితం అవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే శక్తి జీవనం 97 రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటమన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్, సహాయ కార్యదర్శులు సాగర్,రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు నవీన్, దిలీప్, ధర్మ, అదేష్, హర్షవర్ధన్, మణికంఠ, కిరణ్, కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**- కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు**



టేక్మాల్ ఆగస్టు 21 విజన్ ఆంధ్ర: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కునంగి గ్రామంలో జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పత్తిగారి ఎల్లా గౌడ్ (58) మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పొలం వద్ద విద్యుత్ పనులు మరమ్మత్తులు చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది అనుకోని ఈ ఘటనతో ఆయన కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది కుటుంబానికి అండగా ఉండాల్సిన ఇంటి పెద్ద ప్రాణాలు కోల్పోవడంతో భార్య పిల్లలు దిక్కుతోచని స్థితిలో రోదిస్తున్నారు బాధితుడి కుటుంబాన్ని ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ తరఫున బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని తగిన ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు కోరుతున్నారు సంబంధిత అధికారులు స్పందించి బాధితుడి కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# ఎత్తైన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మకం

**- ఖిల్లా రామాలయ ఆవరణలో భూమి పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్....**

నిజామాబాద్ ఆగస్టు21:(విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ శుక్రవారం రోజు చారిత్రాత్మకమైన ఖిల్లా రామాలయంలో ఎత్తయిన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మకమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని హిందూ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర కూట రాజులు నిర్మించి, ఛత్రపతి శివాజీ మహారాజ్ గురువు సమర్థ రామదాసు అభివృద్ధి చేసిన ఖిల్లా రామాలయంలో 101 అడుగుల ధర్మ ధ్వజాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ధర్మ కార్యానికి హిందువులంతా ఏకమవ్వాలన్నారు. నగరవాసులందరికీ కనపడేలా ఎత్తైన ధ్వజాన్ని ప్రతిష్టించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గురుప్రసాద్, కార్యదర్శి మారయ్య గౌడ్, మాజీ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, కోశాధికారి వాసు, గంట లింగం, హిందూ సంస్థల ప్రతినిధులు నరేష్, ప్రవీణ్, సూరి, సంతోష్, సాయిరాం, సాయి, సందీప్, బీజేపీ కార్పొరేటర్లు, వీహెచ్ పీ, భజరంగ్ దళ్, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు 22A పై అదనపు కలెక్టర్ మెమోరండం

నాగర్భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కి 22Aపై రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ కేవీఎల్ న్ రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి సాయి లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, నరసింహ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జెట్టి వెంకటేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చంద్రారెడ్డి, ఎస్టీ మూర్చ జిల్లా అధ్యక్షులు రవీందర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు భూషయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడపరాదు

**- వీపనగండ్ల ఎస్సై నరేష్**

వీపనగండ్ల ఆగస్టు 21 విజన్ ఆంధ్ర. మండల లో ఎస్సై నరేష్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నగా వాహనదారుడు మద్యం తాగి పట్టుబడిన కల్వరాల గ్రామానికి చెందిన బొయ్య ఆంజనేయులు కు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఫస్ట్ అడిషనల్ న్యాయమూర్తి శ్రీలత బాధితునికి మూడు రోజుల జైలు శిక్ష విధించినారు స్థానిక ఎస్సై నరేష్ తెలిపారు. ద్విచక్ర వాహనాలు 4 విల్ వాహనాలను మద్యం తాగి నడపరాదని పట్టుబడిన వారిని చట్టరీత్యా జైలు పోవాల్సి వస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్ రాజేంద్ర పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవలందించిన కార్యకర్తలకు న్యాయం చేయాలని పి. నాగిరెడ్డి విజ్ఞప్తి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 22 : కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ పి. నాగిరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ 2014కు ముందు, ఆ తర్వాత కూడా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తల సేవలను గుర్తించాలని ఆయన కోరారు. ముఖ్యంగా ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో ఆయన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేశారని తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ని ఎంపీగా గెలిపించేందుకు కృషి చేశామని, కరోనా క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా డిజిటల్ మెంబర్షిప్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ బలోపేతానికి సేవలందించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, పార్టీలోకి ఇటీవల చేరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే వారిపై పార్టీ అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ పి. నాగిరెడ్డి కోరారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నిజమైన కార్యకర్తల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

**93 బ్లాక్ అధ్యక్షుడు జయకుమార్ గుప్త**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 22: కొల్లూరు ఫేస్..2, కేసీఆర్ నగర్ 93 బ్లాక్ లో ఆదివారం జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో బ్లాక్ కు చెందిన ఫ్లాట్ ఓనర్స్ తప్పక తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్త తెలిపారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఫ్లాట్ ఓనర్స్ కు జయ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆదివారం జరిగే ఎన్నికల్లో జయకుమార్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం ప్రత్యేక ఎన్నికల నిర్వహణ అధికారుల సమక్షంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు కొనసాగుతాయని అనంతరం కౌంటింగ్ చేసి విజేతలకు ప్రకటిస్తారన్నారు. లబ్దిదారులు మాత్రమే ఓటు వేయాలని, ప్రతి ఒక్కరు వారి ఇంటి పట్టా, ఆధార్ కార్డ్ ను తీసుకొని సమయం లోపు వచ్చి ఓటు వేయాలని జయకుమార్ గుప్త తెలియజేసారు. అస్లం అంజుమ్ అలమర, నళిని బకెట్, పరం జ్యోతి కొబ్బరికాయ, మూహాద్ హామీని ఫ్రాక్ , వాణి సిలిండర్, షేక్ నూర్జహాన్ గ్లాస్, సుజాత కుండ, సునీత కుక్కర్, వి.సునీత ఉంగరం గుర్తులపై పోటీ చేస్తున్నారు. గుర్తును గుర్తుంచుకొని అభివృద్ధి చేసే ప్యానెల్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపియించాలని జయకుమార్ తెలిపారు.

# ఎస్సీ బాలుర హాస్టల్లో వసతులు మెరుగుపరచాలి : మాల చందు



చేవెళ్ల, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర) : ఎస్సీ బాలుర హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి అని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఎస్సీ బాలుర హాస్టల్ను ఆయన సందర్శించి ఆయన విద్యార్థులతో మాట్లాడారు. వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం, చదువుకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు హాస్టల్లో నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, పారిశుధ్యంతో పాటు మౌలిక సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలని సంబంధిత అధికారులను కోరారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాల చందు డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రిన్సిపాల్ రూపారెడ్డి కి నివాళి అర్పించిన ట్రపస

**- పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి :**

**ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 22 : విద్యార్థుల చేతుల్లో దారుణ హత్యకు గురైన రూపారెడ్డి కి తెలంగాణ గుర్తింపు పొందిన అఫర్డబుల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రపస) గ్రేటర్ కుత్బుల్లాపూర్ కమిటీ ఘనంగా నివాళులర్పించింది. శుక్రవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల ఆవరణలో ఆమె చిత్రపటానికి కోవొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా తెగవడటం దారుణమన్నారు. ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు అనుచితంగా ప్రవర్తించడం తరచుగా అక్కడక్కడ వెలుగు చూస్తూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రులకు నియంత్రణ లేకపోవడం వాళ్లే ఇలాంటి సంఘటనలకు దారితీస్తుందని వారు వాపోయారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు లాంటి వాటిపై పాఠశాల ఆవరణలో తరచుగా అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు కూడా అంతే బాధ్యతాయుతంగా పిల్లల పట్ల వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు చెడు మార్గంలో వెళితే మందలించే హక్కు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ నేటి సమాజంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండడమే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయుడు ఏమాత్రం మందలించిన, దండించినా తల్లిదండ్రులు వెంటనే ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాలు పేరుతో ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా వ్యవహరించడతోనే పిల్లలకు ఉపాధ్యాయుడు అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఉపాధ్యాయునికి గౌరవం పెరిగినప్పుడే ఉత్తమమైన పౌరులుగా పిల్లలు ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల స్థాయిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బిర్రు ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, నర్సింహులు, సి హెచ్ నర్సింహా గౌడ్, వీరన్న, మండల సంఘం నాయకులు కోలా వెంకటేష్, వినోద్ జాదవ్, దయాకర్ జనార్దన్, శ్రీశైలం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతినగర్ నుండి ఇటిక్యాల వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని

**- ఏఐసీసీ కార్యదర్శి సంపత్ అన్నకు వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్ నాగేష్ యాదవ్**

వడ్డేపల్లి: విజన్ ఆంధ్ర పత్రిక ఆగస్టు 21 : జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ నుండి ఇటిక్యాల వరకు సరైన రోడ్డు మార్గం లేనందున రైతులు పండించిన పంటను మార్కెట్లకు తీసుకెళ్లడానికి కష్టతరం అవుతున్నది. అదేవిధంగా ఎనిమిది గ్రామాల ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు సరైన రవాణా సదుపాయం లేనందున ఈ గ్రామాల్లో డ్యూటీ చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఇటిక్యాల రైల్వే స్టేషన్ కు వెళ్లే మార్గం కూడా ఇదే కావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని,కావున బీటీ రోడ్డు మంజూరు చేసి ఈ గ్రామాల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని ఏఐసీసీ సెక్రటరీ సంపత్ అన్నకు 8 గ్రామాల సర్పంచులు గ్రామ ప్రజలు మరి మండల అధ్యక్షులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందుకు సంపత్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగేష్ యాదవ్, ఇటిక్యాల మండలం అధ్యక్షులు రుక్మేందర్ రెడ్డి,జగన్ గౌడ్,రామకృష్ణ, తిరుమలేశ్, శ్రీనివాస్ రెడ్డి, అల్లభకాస్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తరుపున పండుగ సాయన్న జయంతి,వర్ధంతి వేడుకలు.

**- ముదిరాజ్ యువజన సంఘం వెల్దండ మండల అధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్**

వెల్దండ ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర.) పోరాటాల చరిత్ర కలిగిన తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి, వర్ధంతిలను జీఓ నంబర్ 1217 ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్దండ ముదిరాజ్ యువజన సంఘం మండల అధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్ శుక్రవారం హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న జయంతి వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

వందల ఏళ్లకు ముందే బహుజనుల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల కోసం పోరాటం చేసిన పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం, అదేవిధంగా పండుగ సాయన్న లాంటి గొప్ప వీరుల జీవిత చరిత్రను, వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు పాఠ్యపుస్తకాలల్లో అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడిన మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్,ఎంపి ఇటల రాజేందర్,బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , నీలం మధు ముదిరాజ్ ల కృషివల్లే అని కొనియాడారు,అలాగే ముదిరాజ్ మహాసభల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల ఫలితంగానే ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ముదిరాజ్ కులస్థులల సమస్యలు జాతి చైతన్యంతోనే సాధ్యమన్నారు.

# జూనియర్ కళాశాలలో తనిఖీ చేసిన డీఐఈవో

ముధోల్:21ఆగస్టు:విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా డీఐఈవో పరశురాం శుక్రవారం తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగ్స్, షూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం, నోట్స్ పుస్తకాలను పరిశీలించి పలు సూచనలు అందజేశారు. సబ్జెక్టులను గడువులోగా పూర్తిచేసి, ప్రాక్టికల్స్ సకాలంలో చేయించాలన్నారు. దీంతో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట ఇంచార్జి ప్రిన్సిపల్ రహమాన్, అధ్యాపకులు గంగాధర్, శ్రీనివాస్, నారాయణ, శంషొద్దీన్, స్వరూప, సురేష్‌లు ఉన్నారు.



# కల్వకుర్తిలో శోభాయమానంగా వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో పూజలు..

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు**

**వరలక్ష్మీ వ్రతంతో కుటుంబంలో సుఖసంతోషాలు, సౌభాగ్యం కలుగుతాయని విశ్వాసం**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), ఆగస్టు 21: కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రెండో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో శోభాయమానంగా నిర్వహించారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముత్తయిదువులు సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి పసుపు, కుంకుమలను పరస్పరం పంచుకున్నారు. కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సౌభాగ్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తిగీతాలు, పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

సౌభాగ్యం, ఐశ్వర్యానికి ప్రతీకగా వరలక్ష్మీ వ్రతం

హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసంలో నిర్వహించే వరలక్ష్మీ వ్రతానికి విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం, సౌభాగ్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా ముత్తయిదువులు తమ కుటుంబ సభ్యుల క్షేమం, దీర్ఘాయుష్షు, అభివృద్ధి కోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని నిర్వహించడం ద్వారా మనశ్శాంతి, ఆధ్యాత్మిక తృప్తి కలుగుతాయని పెద్దలు చెబుతారు.



లలితా సహస్రనామ పారాయణం.. లక్కీ డ్రా

ప్రతి శుక్రవారం నిర్వహించే లలితా సహస్రనామ పారాయణం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి పారాయణంలో పాల్గొనే భక్తులకు ఆలయ నిర్వాహకులు లక్కీ డ్రా నిర్వహించారు. విజేతగా నిలిచిన మహిళకు చీరను బహుమతిగా అందించారు. అనంతరం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పూజారి లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు మౌనిక, వాసవి క్లబ్ మహిళా అధ్యక్షురాలు బాదం సాయి లక్ష్మి, కల్వ లక్ష్మి, నారాయణ కమలమ్మ, పాపిశెట్టి రాజేశ్వరి, దాచేపల్లి రోజారమణి, పోల లావణ్య, మారం సునీతతో పాటు పట్టణానికి చెందిన అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత ఆలయంలో శ్రీ వరలక్ష్మి వ్రత ప్రత్యేక పూజలు

గజ్వేల్, 21 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా శ్రీ వరలక్ష్మీ వ్రత ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు దేశపతి రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అర్చనలు, అభిషేకాలు, దివ్యాలంకరణలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పవిత్ర దినం కావడంతో గజ్వేల్ పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక వ్రత పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షురాలు సారిక శ్రీనివాస్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా సారిక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రావణ వరలక్ష్మీ వ్రతం నాడు లక్ష్మీదేవిని పూజించడం ఎంతో శు



భప్రదమని పేర్కొన్నారు. ఆ శ్రీ వరలక్ష్మీ దేవి దివ్య అనుగ్రహం, ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రతి ఇల్లూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు మరియు సంతోషాలతో విలసిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోషిమాత సేవా పరిషత్ సభ్యులు, పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతం



ముధోల్:21ఆగస్టు:విజన్ ఆంధ్ర : శ్రావణ రెండవ శుక్రవారం పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి మందిర్ ప్రీ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో లక్ష్మీదేవి అమ్మవారి విగ్రహానికి గాజులు, చీర, పువ్వులతో సుందరీకరంగా అలంకరించారు. వేద పండితులు ప్రకాశాస్త్రి, ప్రణీత్ శాస్త్రి లు వేద మంత్రాల మధ్య పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వక్తలుగా కోడల్ల రమా, బింద్రే మహానంద లు శ్రీ వరలక్ష్మి వ్రత విశిష్టత ను వైభవంగా తెలియజేశారు.ఈ పూజలో తానుర్ యోగేష్, కుమ్మరి సురేష్ దంపతులు సతి సమేతంగా మొక్కుల చెల్లించుకున్నారు. దీంతో పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ముత్యాలు పలువురని ఎంతగానో ఆకట్టు ఉన్నాయి. వరలక్ష్మి వ్రతంలో సుమారు 50 మంది మహిళలు పాల్గొని పూజ కార్యక్రమాలు చేపట్టి ఒకరినొకరు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆచార్యులు, సమితి, ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

ముధోల్: 21ఆగస్టు:విజన్ ఆంధ్ర : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ముధోల్ ఎంపీవో శివకుమార్ అన్నారు.మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్య బోధన, విద్యార్థులకు అందుతున్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. వంటగది,స్టోర్ రూమ్ లో శుభ్రత ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించాలని కళాశాల సిబ్బందికి సూచించారు.వర్షాకాల దృశ్య విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. దీంతో కళాశాల ప్రిన్సిపల్ కే.వెంకటేష్ విద్యార్థులకు మెనూ ప్రకారంగా అందిస్తున్న భోజన పట్టిక వివరాలను తెలియజేశారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ ఉన్నారు.





# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

## -మాజీ జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం - వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి

మర్పూక్ ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర) : మర్పూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో నీలమ్మ కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది.విషయం తెలుసుకున్న మర్పూక్ మండల మాజీ జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం,మండల వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి శుక్రవారం రోజున బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యం చెప్పి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే స్థానిక ఉప సర్పంచ్ బొగ్గుల శ్రీకాంత్ మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.వారితో పాటు గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి,బిఆర్ఎస్ పార్టీ గ్రామధ్యక్షులు గ్యార మల్లేశం,నాయకులు ఆంజనేయులు,తిరుపతి, చంద్రం, రమేష్,డి.రమేష్ తదితరులున్నారు.

# గిజిగాడి గూళ్లు.. ప్రకృతి ప్రేమికులకు కనువిందు

చౌటకూర్ ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండల కేంద్రంలోని నాయిని చెరువుకు వెళ్లే దారిలో ఈత చెట్లకు వేలాడుతున్న గిజిగాడి గూళ్లు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి సహజ అందాలకు ప్రతీకగా నిలుస్తున్న ఈ దృశ్యాలు బాటసారులను, ప్రకృతి ప్రేమికులను ఎంతగానో అలరిస్తున్నాయి.గిజిగాడు పక్షులు పచ్చి గడ్డి పరకలు, ఎండిన ఆకులు, ఇతర సహజ సిద్ధమైన పదార్థాలను ఉపయోగించి ఎంతో నైపుణ్యంతో ఈ గూళ్లను నిర్మించాయి. ఈత చెట్ల కొమ్మలకు వేలాడుతూ గాలికి ఊగుతున్న ఈ గూళ్లు పక్షుల అద్భుత నిర్మాణ చాతుర్యానికి, సృజనాత్మకతకు అద్దం పడుతున్నాయి.ప్రకృతిలో లభించే వనరులతోనే కళాత్మకంగా నిర్మించే ఈ వేలాడే గూళ్లు గ్రామీణ ప్రాంతాల్లోని జీవవైవిధ్యాన్ని, పర్యావరణ సమతుల్యతను చాటిచెబుతున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువు పరిసరాల్లో పక్షుల సహజ ఆవాసాలు దెబ్బతినకుండా చూడాలని, ఈత చెట్లతో పాటు పచ్చదనాన్ని కాపాడాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

# మాగనూరు మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మాగనూరు మండలం ఆగస్టు 21 విజన్ ఆంధ్ర : తెలంగాణ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు మాగనూరు మండలంలోని మాగనూర్ అడవి సత్యారం అమ్మపల్లి కొల్పూరు మరియు మండలంలోని అన్ని గ్రామాలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది అనీ మండల అధ్యక్షుడు తెలిపారు శివరాం రెడ్డి గారు మాట్లాడుతూ ఇచ్చిన మాటను తప్పకుండా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నందుకు ఇ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉచిత కరెంటు నూతన రహదారులు ఇలా ప్రజల అవసరాలకు అనుగుణంగా మా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి జిల్లా సెక్రెటరీ ఆనంద్ గౌడ్ ఎమ్మార్వో రహమత్ ఆర్ ఐ సుధాకర్ రెడ్డి సర్పంచులు ముద్దు రాములు ఆనందమ్మ మరియు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు గ్రామాలలోని ముఖ్యమైన నాయకులు పాల్గొనడం జరిగింది

# శివంపేట పాలిటెక్నిక్‌లో ఆగని విద్యార్థుల నిరసనలు

## - ఐదో రోజూ తరగతుల బహిష్కరణ.. 'శక్తి' విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్

చౌటకూర్ ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలం శివంపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల నిరసనలు శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం ప్రతిపాదించిన 'శక్తి' విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 17వ తేదీ నుంచి విద్యార్థులు ఆందోళన చేపడుతున్నారు. ఐదు రోజులుగా విద్యార్థినీ విద్యార్థులు తరగతులను బహిష్కరించి, ఎండను సైతం లెక్కచేయకుండా కళాశాల ఆవరణలో బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు.పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు, ఇతర వృత్తి విద్యా సంస్థలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రతిపాదనను వెంటనే నిలిపివేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.డిప్లొమా విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని ఆందోళన ప్రభుత్వ ప్రతిపాదన వల్ల డిప్లొమా ఇంజినీరింగ్ విద్యా ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు.మూడేళ్ల కోర్ టెక్నికల్ డిప్లొమా కోర్సులైన సివిల్, మెకానికల్, సీఎస్ఈ, ఈసీఈలను సాధారణ నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) పరిధిలోకి చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ విలీనం వల్ల సాంకేతిక విద్యా వ్యవస్థ తీవ్రంగాప్రభావితమవుతుందని, కోర్సుల నిర్మాణం, పరీక్షా విధానం సహా ఉన్నత విద్యార్హతల్లో అయోమయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.లెక్చరర్ల సంఘీభావం - పోలీసుల బందోబస్తువిద్యార్థుల నిరసనకు పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పూర్తి సంఘీభావం ప్రకటించి ఆందోళనలో పాల్గొన్నారు. విద్యార్థుల నిరసనల నేపథ్యంలో జోగిపేట సీఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై విశ్వనాథన్ ఆధ్వర్యంలో పోలీసులు కళాశాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తూ, ప్రభుత్వం 'శక్తి' విధానంపై స్పష్టమైన ప్రకటన చేసేవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో అల్ట్రావైలెట్ 'స్పేస్ స్టేషన్' ప్రారంభం

## - కూకట్‌పల్లిలో మూడో స్టోర్‌ను ప్రారంభించిన సంస్థ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రముఖ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్ల తయారీ సంస్థ అల్ట్రావైలెట్ నగరంలో తన ఉనికిని మరింత విస్తరించింది. భాగ్యనగరంలో తన మూడో స్పేస్ స్టేషన్ షోరూమ్ ను కూకట్‌పల్లిలో ఘనంగా ప్రారంభించింది. దేశవ్యాప్త అమ్మకాల్లో హైదరాబాద్ తమకు రెండో అతిపెద్ద మార్కెట్‌గా నిలిచిందని ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ఇక్కడి వాహనదారులు తమ ఎఫ్47, ఎఫ్77 మోడళ్లను విశేషంగా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న ఇంధన ధరల నేపథ్యంలో అద్భుతమైన పనితీరు, అత్యాధునిక టెక్నాలజీ, మైలేజ్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా వాహనాలను రూపొందిస్తున్నట్లు సంస్థ తెలిపింది. పొదుపుతో పాటు ఆచరణాత్మకమైన ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్ల కోసం చూస్తున్న వినియోగదారులకు అల్ట్రావైలెట్ నంబర్ వన్ ఎంపికగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేసింది. ఈ బైక్‌లు ఐడీసీ నిబంధనల ప్రకారం.. ఒకసారి ఛార్జ్ చేస్తే సుమారు 323 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తాయని వెల్లడించింది. ఈ మోటార్‌సైకిళ్ల ప్రారంభ ధర రూ. 2,49,000 గా నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది. అయితే,



కస్టమర్ల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన బ్యాటరీ ఫ్లెక్స్ ఆప్షన్ ద్వారా ప్రారంభ ధర కేవలం రూ. 1,49,000 నుంచే ఈ బైక్‌లు అందుబాటులోకి వస్తాయని వివరించింది. ఆసక్తి గల వాహనదారులు కూకట్‌పల్లిలోని కొత్త స్పేస్ స్టేషన్‌ను సందర్శించాలని ఆహ్వానించింది. ఈ విస్తరణలో తమకు భాగస్వామ్యాన్ని అందించిన ప్రోగ్రెసివ్ ఆటోమోటివ్ గ్రూప్‌కు కంపెనీ కృతజ్ఞతలు తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రోగ్రెసివ్ ఆటోమోటివ్ గ్రూప్‌తో కలిసి ఏర్పాటు చేసిన మూడో స్టోర్ ఇదని, ఉభయ రాష్ట్రాల్లో అల్ట్రావైలెట్‌కు ఇది ఆరవ స్టోర్ అని ప్రతినిధులు వివరించారు.

# బీజేపీ ఓబీసీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గుండా సురేష్

మహబూబాబాద్ బ్యూరో ఆగష్టు 21 (విజన్ ఆంధ్ర ) :తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గుండా సురేష్ ను బీజేపీ ఓబీసీ మోర్చా మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా నూతన ఉపాధ్యక్షుడు గుండా సురేష్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ కోసం తాను చేస్తున్న సేవలను గుర్తించి, జిల్లా పదవి అప్పగించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్, బీజేపీ రాష్ట్ర నాయకులు లేగా రామ్మోహన్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవి మరియు బీజేపీ జిల్లా, మండల, గ్రామ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన పదవిని వమ్ము చేయకుండా బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# రైతులకు స్ప్రింక్లర్ పైపులను పంపిణీ

## - నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

తిమ్మాజిపేట రిపోర్టర్ (విజన్ ఆంధ్ర) ఆగస్టు 21 శుక్రవారం : నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక నందు తిమ్మాజిపేట మండలానికి సంబంధించిన రైతులకు స్ప్రింక్లర్ పైపులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా -పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో భాగంగా తిమ్మాజిపేట మండలంలోని మర్రికల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరై, లబ్ధిదారులను శాలువాతో సన్మానించి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ…నూతన గృహంలో అడుగుపెడుతున్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని



ఆకాంక్షించారు. "లబ్ధిదారులు" ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన భవన నిర్మాణ కార్మికుడికి రూ.4.30 లక్షల ఆర్థిక సాయం

**కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు: బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు రవి,**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బోరబండకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఇస్మాయిల్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి వెంటనే స్పందించారు. సికింద్రాబాద్‌లోని విజయ్ ఆస్పత్రికి వెళ్లి ఇస్మాయిల్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

గోకుల్ ప్లాట్స్‌లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ తీగలపై పడటంతో ఇస్మాయిల్ ప్రమాదానికి గురైనట్లు తెలుసుకున్న రవి.. ఘటనపై కాంట్రాక్టర్, భవన యజమానితో మాట్లాడి వివరాలు సేకరించారు. బాధిత కార్మికుడికి న్యాయం చేయాలని వారిని కోరారు. ఇప్పటివరకు కాంట్రాక్టర్ ఆస్పత్రి ఖర్చుల కోసం రూ.2.50 లక్షలు, ఇంటి యజమాని కార్మిక కుటుంబానికి రూ.1.80 లక్షలు అందించినట్లు తెలిపారు. ఆస్పత్రి ఖర్చులతో కలిపి మొత్తం రూ.4.30 లక్షల మేర సాయం అందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. "కార్మికుల పట్ల నేను ఎప్పుడూ అండగా ఉంటాను. ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా సహించేది లేదు. కార్మికుడికి న్యాయం జరిగే వరకు పోరాడుతాను. ప్రతి కార్మికుడికి నేను అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. తమకు అండగా నిలిచి న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ఇస్మాయిల్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ పాల్గొన్నారు.



# ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- 93 బ్లాక్ అధ్యక్షుడు జయకుమార్ గుప్త,**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కొల్లూరు ఫేస్..2, కేసీఆర్ నగర్ 93 బ్లాక్ లో ఆదివారం జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో బ్లాక్ కు చెందిన ఫ్లాట్ ఓనర్స్ తప్పక తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్త తెలిపారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఫ్లాట్ ఓనర్స్ కు జయ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆదివారం జరిగే ఎన్నికల్లో జయకుమార్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం ప్రత్యేక ఎన్నికల నిర్వాహణ అధికారుల సమక్షంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు కొనసాగుతాయని అనంతరం కౌంటింగ్ చేసి విజేతలకు ప్రకటిస్తారన్నారు. లబ్ధిదారులు మాత్రమే ఓటు వేయాలని, ప్రతి ఒక్కరు వారి ఇంటి పట్టా, ఆధార్ కార్డ్ ను తీసుకొని సమయం లోపు వచ్చి ఓటు వేయాలని జయకుమార్ గుప్త తెలియజేసారు. అస్లం అంజుమ్ అలమర, నళిని బకెట్, పరం జ్యోతి కొబ్బరికాయ, మూహాద్ హామీని ఫ్రాక్ , వాణి సిలిండర్, షేక్ నూర్జహాన్ గ్లాస్, సుజాత కుండ, సునీత కుక్కర్, వి.సునీత ఉంగరం గుర్తులపై పోటీ చేస్తున్నారు. గుర్తును గుర్తుంచుకొని అభివృద్ధి చేసే ప్యానెల్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపియించాలని జయకుమార్ తెలిపారు.

# యాప్‌ల వినియోగంతో ఆధునిక సాగు

**- కన్నాల రైతు వేదికలో రైతులకు అవగాహన**

బెల్లంపల్లి ఆగస్టు 21 విజన్ ఆంధ్ర : రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సాగులో పెట్టుబడులు తగ్గించి అధిక దిగుబడులు సాధించాలని ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య సూచించారు. కన్నాల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, వివిధ యాప్‌ల వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రౌతు సత్తయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. రైతులు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారుల సూచనలు పాటించాలని కోరారు. కాసిపేట వ్యవసాయ అధికారి సీహెచ్. ప్రభాకర్ ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ విధానాన్ని వివరించారు. బెల్లంపల్లి వ్యవసాయ అధికారి ప్రేమ్‌కుమార్ వాతావరణం, చీడపీడల గుర్తింపు యాప్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. బెల్లంపల్లి ఏవో రాజానరేందర్ మాట్లాడుతూ యాప్‌ల ద్వారా మార్కెటింగ్, వాతావరణం, వర్షపాతం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు మొబైల్‌లో తెలుసుకుని సాగు పనులను ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పీఏసీఎస్ చైర్మన్ చింతం స్వామి మాట్లాడుతూ ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడే ఇబ్బందులను తగ్గించేందుకు యాప్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజన్న, రైతు సంఘం అధ్యక్షుడు సింగతి రవి, సర్పంచ్ న్యాతరి మల్లమ్మ, ఉపసర్పంచ్ తోకల సూరమ్మ, ఏఈవోలు సీహెచ్. తిరుపతి, గౌసియా, ఆత్మ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



# రాజబహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహ ఆవిష్కరణకు భారీగా తరలిరావాలి

**- రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి**

అక్కన్నపేట, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): సిద్దిపేటలోని రంగదాంపల్లి రెడ్డి ఫంక్షన్ హాల్, రెడ్డి సంక్షేమ భవనం ఎదుట రెడ్లకు ఆదర్శప్రాయుడైన రాజబహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహాన్ని ఆగస్టు 22న శనివారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయనున్నట్లు రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు, కమిటీ సభ్యులు, రెడ్డి సోదరులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి రెడ్డి సోదరుడికి కార్యక్రమం గురించి సమాచారం అందించి, పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని సూచించారు. రాజబహదూర్ వెంకటరామిరెడ్డి సేవలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని రెడ్డి ఐక్యతను చాటాలని మల్లికార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు.

# తెలంగాణలో విద్యా కార్యక్రమాలు చేపట్టండి

**ఆక్స్‌ఫర్డ్ వర్సిటీకి సీఎం రేవంత్ ఆహ్వానం**

**900 ఏళ్ల చరిత్ర కలిగిన ఆక్స్‌ఫర్డ్ విద్యావేత్తలతో ముఖ్యమంత్రి సమగ్ర చర్చలు**

**తెలంగాణ యువత, ఉద్యోగ నిపుణులతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసిన ఆక్స్‌ఫర్డ్ ప్రతినిధులు**

**సోమర్‌విల్ కాలేజీలో దివంగత మాజీ ప్రధాని ఇందిరా చిత్రపటాన్ని సందర్శించిన సీఎం రేవంత్**

లండన్, ఆగస్టు 21, 2026 : తెలంగాణలో విద్యా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని... లండన్ లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ ఆహ్వానం పలికారు. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి శుక్రవారం 900 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత లండన్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించారు. తెలంగాణతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్య అవకాశాలు, రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు కల్పించే అంశాలపై ప్రముఖ విద్యావేత్తలతో విస్తృతంగా చర్చించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లావాట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ మాయా ట్యూడర్, బేలియోల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్' విజన్‌ను వారికి సమగ్రంగా వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికలు, చేపడుతున్న చర్యలను వివరించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తమ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు, ప్రత్యేక పరిశోధన సామర్థ్యాలు, విస్తృతమైన విద్యా వ్యవస్థను హైదరాబాద్‌కు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, తెలంగాణ యువతకు, ఉద్యోగ నిపుణులకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కీలక సమావేశంలో సీఎం కార్యాలయ సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యా విధానం కింద విదేశీ విశ్వవిద్యాలయాలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై ఆయన సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. హైదరాబాద్, తెలంగాణలో విదేశీ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసుకునేందుకు ఉన్న అవకాశాలు, వాటికి లభించే ప్రయోజనాలను వివరించారు.

తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ప్రొఫెసర్లు మాయా ట్యూడర్, ఫైసల్ దేవ్జీ సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర యువత, ఉద్యోగ నిపుణులతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వంతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో భాగస్వామ్యానికి ఉన్న పలు అవకాశాలను ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులను తెలంగాణ బృందం ఆహ్వానించింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చారిత్రక సోమర్‌విల్ కాలేజీని సందర్శించారు. ఈ కాలేజీలో విద్యాభ్యాసం చేసిన దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటాన్ని సందర్శించారు. 2002లో సోనియా గాంధీ ఈ చిత్రపటాన్ని సోమర్‌విల్ కాలేజీకి బహూకరించిన విషయం తెలిసిందే.

అనంతరం ముఖ్యమంత్రి, అక్కడే జీఎంఆర్ గ్రూప్ నిర్వహిస్తున్న యుటిలిటా బౌల్‌ను సందర్శించారు. జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రంథితో కలిసి అక్కడి సమగ్ర క్రీడా సదుపాయాలను పరిశీలించారు. ఈ ప్రాంగణంలో గోల్ఫ్ కోర్స్‌తో పాటు వివిధ క్రీడలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, హోటల్ ఉన్నాయి. తెలంగాణలో ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి జీఎంఆర్ ప్రతినిధులు, సంస్థ గ్లోబల్ స్పోర్ట్స్ యూనిట్‌తో మంతనాలు జరిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి, ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించారు. శుక్రవారం సాయంత్రం ప్రస్తుత ప్రీమియర్ లీగ్ చాంపియన్స్ ఆర్సెనల్, కోవెంట్రీ మధ్య జరిగే ఈపీఎల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ముఖ్యమంత్రి ఎమిరేట్స్ స్టేడియాన్ని సందర్శించనున్నారు.

# సింగరేణి ఆరోగ్య కార్డుల్లో వ్యత్యాసాలపై కార్మిక సంఘాల ఆగ్రహం

## అందరికీ సమాన వైద్య సేవలు అందించాలి

బెల్లంపల్లి, ఆగస్టు 21 విజన్ ఆంధ్ర : సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య కార్డు ద్వారా సమాన వైద్య సేవలు అందించాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆరోగ్య కార్డు వినియోగంలో కొందరికి పూర్తి స్థాయి వైద్య సేవలు అందుతుండగా, మరికొందరికి చికిత్సలు, ఆసుపత్రుల ఎంపిక, నగదు రహిత వైద్యంలో వ్యత్యాసాలు ఉన్నాయని ఆరోపించారు.

ఒకే సంస్థలో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులు, కార్మికులు, పదవీ విరమణ చేసిన వారికి వైద్య సేవల్లో తేడాలు ఎందుకు వస్తున్నాయో సింగరేణి యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని కోరారు. ఆరోగ్య కార్డు ఉన్న ప్రతి అర్హుడికి సమాన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, తద్వారా ఏర్పడే పరిస్థితులకు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

కార్యక్రమంలో టి. మణి రాంసింగ్, రాష్ట్ర కార్యదర్శి, ఎం. పోచమల్లు, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, అంబాల మహేందర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం

బోథ్. ఆగస్టు 21.విజన్ ఆంధ్ర) : బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో శుక్రవారం 10 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నామని. ఇటీవలే ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిలబాయి అంబాజి,ఉప సర్పంచ్ రాము, సిరీసే సంజీవ్,వెంకటేష్, రాథోడ్ రాము, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోనగట్టు క్షేత్రంలో వరలక్ష్మీ వ్రత వైభవం

## - భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు

చేవెళ్ల, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): చేవెళ్లలోని కోనగట్టు క్షేత్రం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వరలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని పుష్పాలతో సుందరంగా అలంకరించి కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళితో భక్తిపూర్వకంగా ఆరాధించారు. కలశస్థాపన అనంతరం పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, నైవేద్యాలను సమర్పించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సంకల్పంతో వ్రత పూజల్లో పాల్గొన్నారు. వరలక్ష్మీ వ్రత కథను శ్రద్ధగా ఆలకించి అమ్మవారి అనుగ్రహాన్ని కోరుకున్నారు. పూజించిన పవిత్ర తోరాలను చేతులకు ధరించి సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. మంగళహారతి అనంతరం మహిళలు పరస్పరం వాయనం, తాంబూలాలను అందించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వరలక్ష్మీ వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు. కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. వేద మంత్రోచ్చారణలు, మహిళల భక్తిగీతాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.



# నిర్మల్ విద్యాసంస్థల్లో తక్షణమే అగ్నిమాపక భద్రతా తనిఖీలు చేపట్టాలి

**-ఏఐపీఎస్‌యూ నిర్మల్ జిల్లా కార్యదర్శి గడపాలి పరమేష్ డిమాండ్**

నిర్మల్, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని ఏఐపీఎస్‌యూ నిర్మల్ జిల్లా కార్యదర్శి గడపాలి పరమేష్ డిమాండ్ చేశారు. పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లోని బహుళ అంతస్తుల విద్యాసంస్థల్లో అత్యవసర నిష్క్రమణ మార్గాలు లేకపోవడం, అగ్నిమాపక పరికరాలు పనిచేసే స్థితిలో ఉన్నాయో లేదో పర్యవేక్షించకపోవడం ఆందోళనకరమన్నారు. పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లు లేకుండా వేలాది మంది విద్యార్థులను ఇరుకైన భవనాల్లో ఉంచి విద్యాబోధన చేయడం వారి ప్రాణాలను పణంగా పెట్టడమేనని మండిపడ్డారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు సంయుక్తంగా విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. అగ్నిమాపక భద్రతా అనుమతి పత్రాలు లేని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. ప్రతి విద్యాసంస్థలో పనిచేసే స్థితిలో అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఉండేలా యాజమాన్యాలను కఠినంగా ఆదేశించాలని డిమాండ్ చేశారు. అలాగే అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు



విద్యార్థులు ఎలా సురక్షితంగా బయటపడాలో తెలియజేసేలా క్రమం తప్పకుండా విపత్తు నిర్వహణ అవగాహన కార్యక్రమాలు, భద్రతా విన్యాసాలు నిర్వహించాలని కోరారు.

జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాలతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో సమగ్ర అగ్నిమాపక భద్రతా తనిఖీలు చేపట్టాలని గడపాలి పరమేష్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అధికారులు వెంటనే స్పందించకపోతే ఏఐపీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గడపాలి పరమేష్ హెచ్చరించారు.

# జీవో నెంబర్ 97 రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసన

## - నిరసనకు బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు

నంగునూరు మండలం ఆగస్టు 21 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్‌పేట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 97ను ఉపసంహరించుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, జీవో నెంబర్ 97 వల్ల తమ విద్యాభ్యాసానికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు చేపట్టిన నిరసనకు బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు



విద్యార్థులతో కలిసి నిరసనలో పాల్గొని, వారి డిమాండ్లకు మద్దతు తెలిపారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, జీవో నెంబర్ 97 రద్దు కోసం తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. విద్యార్థుల ఆందోళనతో జాతీయ రహదారిపై కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధికారులు విద్యార్థులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని బీఆర్ఎస్వీ నాయకులు కోరారు.

# అడెల్లి పోచమ్మ ఆలయ బహిరంగ వేలం వాయిదా..

సారంగాపూర్ ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): సారంగాపూర్ మండల పరిధిలోని ప్రసిద్ధ అడెల్లి శ్రీ మహా పోచమ్మ దేవాలయంలో నిర్వహించాల్సి ఉన్న బహిరంగ వేలం పాటను అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు ఆలయ ఈవో కే. భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, టోల్ టాక్స్, తైబజార్, పిల్ల మేకలు ఇతర హక్కులకు సంబంధించి నిర్వహించాల్సిన బహిరంగ వేలం నిర్వహణ కొన్ని పరిపాలనా పరమైన కారణాల వల్ల తాత్కాలికంగా నిలిపివేయబడింది.

మళ్లీ వేలం నిర్వహించే తేదీలను, సమయాన్ని త్వరలోనే నిర్ణయించి ముందస్తుగా ప్రకటిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని పాటదారులు, భక్తులు గమనించాలని కోరారు. వేలం పాట తేదీల కోసం స్థానిక ప్రకటనలు చూడాలని ఆలయ నిర్వహణ కమిటీ విజ్ఞప్తి చేసింది.



# కొయ్యూర్యారులో ఘనంగా స్మార్ట్ కార్డుల పంపిణీ

## లబ్ధిదారులకు అండగా ప్రభుత్వం

మల్హార్ , ఆగస్టు 21 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కొయ్యూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మల్హార్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు, స్థానిక సర్పంచ్ కోడెం రాజమ్మ ఆధ్వర్యంలో ఈ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోడెం రాజమ్మ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్నాయని, ఈ స్మార్ట్ కార్డులు లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సావేందర్, పంచాయతీ కార్యదర్శి పంచగిరి రాజు, వార్డు సభ్యులు వేల్పుల సరమ్మ, పంతకాని శశివర్ధన్, రేషన్ డీలర్ వేల్పుల నారాయణలతో పాటు మహేందర్ రెడ్డి, తెప్పల రజిత, కొండూరి మమత, వేమునూరి రమ మరియు గ్రామ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలశ్ వందన్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

**బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు**

బెల్లంపల్లి ఆగస్టు 21 విజన్ ఆంధ్ర బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'కలశ్ వందన్ అభియాన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు పిలుపునిచ్చారు. శుక్రవారం బెల్లంపల్లిలో మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ 650వ జయంతిని పురస్కరించుకుని బీజేపీ ఎస్సీ మోర్చా దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సంత్ రవిదాస్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, కుల, వర్గ భేదాలకు అతీతంగా ఐక్యత, సోదరభావం, సామరస్యాన్ని పెంపొందించడమే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కాశీలోని సంత్ రవిదాస్ మహారాజ్ జన్మస్థలమైన సీర్ గోవర్ధన్‌పూర్ నుంచి సేకరించిన మట్టితో పూజించిన పవిత్ర కలశాలను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపించినట్లు చెప్పారు. తెలంగాణకు చేరిన పవిత్ర కలశాన్ని రాష్ట్రంలోని 33 జిల్లాలకు తీసుకెళ్లి సంత్ రవిదాస్ మహారాజ్ సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ నెల 23న హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో తెలంగాణలోని 33 జిల్లాలకు పవిత్ర కలశాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రులు, బీజేపీ జాతీయ, రాష్ట్ర నాయకులు, పార్టీ పదాధికారులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి 'కలశ్ వందన్ అభియాన్'ను విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి, మండల అధ్యక్షుడు దూడపాక భరత్‌కుమార్, ఎస్సీ మోర్చా నాయకులు గోమాస కమల, చింతకింది లావణ్య, కల్లేపల్లి నవీన్, నర్సింగ్, రాముస్వామి, అనిల్, ప్రసన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఆరో వార్డులో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌లోని సమత ఆసుపత్రికి చెందిన డాక్టర్ సమత, వైద్య బృందం శిబిరంలో పాల్గొని వార్డు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ వైద్య శిబిరాన్ని 6వ వార్డు కౌన్సిలర్ భూక్య సంపత్ నాయక్ హాజరై ఉచిత వైద్య సేవలు అందించిన డాక్టర్ సమత, వైద్య బృందాన్ని అభినందించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సమన్వయకర్తలు జ్యోతి, నిర్మల, శ్రీమతి, గ్రూప్ సభ్యులు డి. లక్ష్మి, పి.లత, పి.వసంత, వనజ, జి.లక్ష్మి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో అంగన్వాడీ కేంద్రం

## 12 ఏళ్లుగా సమస్యలే.... పట్టించుకునే ఎప్పుడు...?

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఒకటో వార్డులోని అంగన్వాడీ కేంద్రం కనీస వసతులు లేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య అందించాల్సిన కేంద్రంలో ఫ్లోరింగ్, మరుగుదొడ్డి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

2024లో ఎమ్మెల్యే కోటా నుంచి రూ.6.50 లక్షలు మంజూరు చేసి భవన నిర్మాణం చేపట్టినా పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫ్లోరింగ్ లేక చిన్నారులు మట్టినేలపైనే కూర్చోవాల్సి వస్తోందన్నారు. భవనం కింద ఎలుకలు రంధ్రాలు చేయడంతోపాటు పాములు కూడా వస్తుండటంతో చిన్నారుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలుకల కారణంగా కేంద్రంలో నిల్వ ఉంచే గుడ్లు, పిండి పదార్థాలు, ఇతర పౌష్టికాహారం పాడవుతున్నాయని స్థానికులు తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు కూడా మరుగుదొడ్డి



సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. అసంపూర్తి భవనాన్ని పూర్తి చేసి ఫ్లోరింగ్, మరుగుదొడ్డి, భద్రతా చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులు ఎందుకు నిలిచిపోయాయో అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

త్వరలో పరిష్కరిస్తాం..

సుశీల , సీడీపీఓ

అంగన్వాడీ కేంద్రంలో సమస్యలు ఉన్న విషయం వాస్తవమేనన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

# నర్సాపూర్ కోర్టుకు హాజరైన చిలిపిచేడ్ మండల బీజేపీ నాయకులు

చిలిపిచేడ్, ఆగస్టు 21 విజన్ ఆంధ్ర: కరోనా వైరస్ సమయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ను అక్రమంగా అరెస్టు చేశారంటూ నిరసన వ్యక్తం చేసిన సమయంలో తమపై నమోదైన కేసు విచారణలో భాగంగా చిలిపిచేడ్ మండలానికి చెందిన బీజేపీ నాయకులు శుక్రవారం నర్సాపూర్ కోర్టుకు హాజరయ్యారు. బండి సంజయ్‌కుమార్ అరెస్టును నిరసిస్తూ అప్పట్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు కేసులు నమోదు చేయడంతో, న్యాయస్థానం విచారణలో భాగంగా సంబంధిత నాయకులు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపిన తమపై కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. రాజకీయ కార్యకర్తలపై నమోదైన కేసులను ప్రభుత్వం పరిశీలించి ఉపసంహరించుకోవాలని కోరారు. పార్టీ సిద్ధాంతాల కోసం, ప్రజా సమస్యలపై పోరాడుతున్న కార్యకర్తలకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కోర్టు విచారణకు హాజరైన వారిలో చిలిపిచేడ్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. కేసు తదుపరి విచారణను న్యాయస్థానం కొనసాగించనుంది.

# ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ఆగస్టు 21,(, ప్రజా పాలన) ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం ద్వారక గ్రామంలో కొనసాగుతున్న ఎస్.టి. బాలుర వసతి భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎస్.టి. వసతి గృహ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకొని, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనుమలిస్ వారికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఓ.పి. రిజిస్టర్, వార్డు, ల్యాబ్, మందుల నిల్వలను పరిశీలించి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, వైద్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న గర్భిణుల ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు విధులలో అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులలో సాధారణంగా నమోదు అయ్యే వ్యాధుల వివరాలను తెలుసుకొని వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాల, భోజన శాల, వసతి గదులను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దండేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని స్కూల్ బస్‌లతో పిల్లల భద్రతకు బాధ్యులు ఎవరు?

- ఫిట్నెస్ లేని బస్సులు తొర్రూరు రోడ్ల పై పరుగులు.
- పిల్లల తో ఉన్న బస్ రథ చక్రం ఊడి పోవడం.
- పిల్లల కు తప్పిన పెను ప్రమాదం.
- నిద్ర పోతున్న ఆర్ టి ఏ ,విద్యా శాఖ అధికారులు.
- పిల్లల రక్షణ ఎవరి బాధ్యత ది.



తొర్రూర్ ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర) : తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని కంటాయపాలెం రోడ్డులో గల సెంట్ సావియో పాఠశాలకు చెందిన ప్రైవేట్ బస్సు 30 మంది పిల్లలతో శుక్రవారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో అన్నారం రోడ్డులో వెళ్తుండగా బస్సు వెనక టైర్ ఊడిపోవడంతో బస్సులో ఉన్న 30 మంది పిల్లలు భయభ్రాంతులకు గురైభయానక,వాతావరణంలో సృష్టించింది. ఏమీ తెలియని వయసులో ఉన్న పది సంవత్సరాల లోపు పిల్లలు కావడంతో ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం ఏర్పడినది. పిల్లలకు ఏమీ కాకపోవడంతో ఒక్కసారిగా తొర్రూర్ మున్సిపల్ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. బస్సు టైర్ ఊడి పోయే వరకు చూసుకోలేని డ్రైవర్ను పెట్టుకొని నడిపిస్తున్న స్కూల్ యాజమాన్యాము పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న ఆర్టిఏ అధికారులు కానీ విద్యాశాఖ అధికారులు కానీ చర్యలు ఏమాత్రం తీసుకోకపోవడం చర్చనీయాంశం తొర్రూర్ మున్సిపల్ పరిధిలో ఆర్యభట్ట, నలంద, లిటిల్ ఫ్లవర్, అభయాస్, సెయింట్ సావియో, పి ఎస్ ఆర్, సిద్ధార్థ, మొదలగు పాఠశాలల బస్సులతో తొర్రూర్ వరంగల్ హైవే రోడ్డు లింక్ రోడ్లు ఉదయం సాయంత్రం పిల్లలతో కిటకిటలాడుతూ ఆర్టీసీ లారీ టూవీలర్స్ నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే రోడ్లలో ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతుంటే ఆర్టిఏ అధికారులు గానీ మండల విద్యాశాఖ అధికారి గాని, జిల్లా విద్యాశాఖ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. పాఠశాలలపై తర్వు ఏదో ఒక సమస్యలు ఉన్నాయని పత్రిక ముఖంగా సమస్యలు తెలిపిన పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విద్యాశాఖ అధికారుల వల్ల ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నాయని నమ్మకం ప్రజలకు కలుగుతున్న ది. ఇప్పటికైనా పాఠశాలలపై స్కూల్ డ్రెస్సులు నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు టై లు పాఠశాల యాజమాన్యం వారే అమ్ముతున్నారనే సమాచారాన్ని విద్యార్థి సంఘాలు , విలేకరులు పత్రికా ముఖంగా ఎన్నిసార్లు తెలిపిన పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం ఆ శాఖ అధికారులకు పాఠశాల యాజమాన్యాల మధ్య లావాదేవీలు ఏమన్నా నడుస్తున్నాయా అనే కోణంలో జిల్లా రాష్ట్ర అధికారులు కానీ విద్యాశాఖ మంత్రి సి యం రేవంత్ రెడ్డి గాని నిష్పక్షపాత చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

## ఇందిరానగర్ కాలనీలో శ్రీ చిత్తారమ్మ పోచమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, నాయకులు



బోడుప్పల్, ఆగస్ట్21(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో శ్రీ చిత్తారమ్మ పోచమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ పోగుల నరసింహారెడ్డి,బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి,బీజేపీ మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి గోనే శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దానగల్ల యాదగిరి, జక్కు రాములు,విశ్వం గుప్తా తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ మేరకు మాజీ మేయర్ మాట్లాడుతూ శ్రీ చిత్తారమ్మ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ...

బోధన్, ఆగస్టు21 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు గత వారం రోజుల క్రితం సందర్శించిన సందర్భంలో విద్యార్థులు పలు సమస్యలను సంఘం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. మెనూ ప్రకారం భోజనం అందించకపోవడం, మరుగుదొడ్ల పరిశుభ్రంగా లేకపోవడం, దోమతెరలు, లైట్లు, ఫ్యాన్ల కొరతతో పాటు ప్రభుత్వం నుంచి అందాల్సిన నోటుబుక్కులు, మ్యాట్లు, ఇతర సామాగ్రి అందకపోవడం వంటి సమస్యలను విద్యార్థులు తెలిపారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు, శుక్రవారం గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నాయకులు జాదవ్ ప్రవీణ్ నాయక్, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ బాధవత్ తారాచంద్ నాయక్, కమిటీ సభ్యులు విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు. అనంతరం వసతి గృహ వార్డెన్, సిబ్బందితో మాట్లాడి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాదవ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందాల్సిన నోటుబుక్కులు, దోమతెరలు, మ్యాట్లు, ఇతర సామాగ్రిని సకాలంలో అందించి వారి చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర బంతిలాల్ నాయక్, ఉపాధ్యక్షులు బర్మవత్ నరేష్ నాయక్, బంజారా యువ నాయకులు మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య...



పాపన్నపేట ఆగస్టు 21, విజన్ ఆంధ్ర : కడుపు నొప్పితో బాధపడుతూ ఉరి వేసుకుని ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామంలో జరిగింది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన వగ్గు రశిత(14) మండలంలోని యూసుఫ్ పేట ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతుంది. తరచూ కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేది. పలుమార్లు హాస్పిటల్ లలో వైద్యం చేసిన కడుపు నొప్పి తగ్గడం లేదు. శుక్రవారం ఉదయం సమయంలో కడుపునొప్పితో బాధపడుతూ ఇంట్లో దిగులుగా ఉంది. తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లగానే ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కొంత సమయం తరువాత గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి తల్లి సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# సొసైటి పేరుతో అక్రమాలు ఆపు మల్లారెడ్డి..!!

- అర్హత లేకున్న ప్లాట్ల డబుల్ రిజిస్ట్రేషన్లు..నకిలీ పత్రాల ఆరోపణలు
- బైలా నిబంధనకు విరుద్ధంగా తన కుటుంబ సభ్యులకు పేర్లపై రిజిస్ట్రేషన్లు
- గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు...మళ్ళీ ఫిర్యాదు చేయనున్న బాధితులు
- విలేకరుల సమావేశంలో సత్యనారాయణపురం కాలనీ అసోసియేషన్.....



మేడిపల్లి: సత్యనారాయణపురం కాలనీలోని శ్రీరమణ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పేరును అడ్డుపెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడి కోట్లు దండుకున్న మల్లారెడ్డి పై చర్యలు తీసుకోవాలని సత్యనారాయణపురం కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం సత్యనారాయణపురం కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సొసైటీ అధ్యక్షుడి పేరుతో కె. మల్లారెడ్డి బైలా నిబంధనలకు విరుద్ధంగా సొసైటీకి సంబంధించిన లావాదేవీల్లో కుటుంబ సభ్యుల పేర్లతో ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేసి కోట్ల కూడకట్టుకున్నారని ఆరోపణలను అసోసియేషన్ ప్రతినిధులు లేవనెత్తారు. అర్హత, సభ్యత్వ నిబంధనలు, ప్లాట్ కేటాయింపులపై జరిపారని తెలిపారు.

సుమారు 100 వరకు అనుమానాస్పద పత్రాలు ఉన్నాయని, ఒకే ప్లాట్ నంబర్, సర్వే నంబర్, హద్దులను ఆధారంగా చేసుకుని వేర్వేరు లావాదేవీలు జరిగినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. సొసైటీ బైలా నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని వ్యక్తులను సభ్యులుగా చేర్చి సభ్యత్వ నంబర్లు కేటాయించారనే ఆరోపణలు చేశారు. సొసైటీకి సంబంధం లేని వ్యక్తులు రెక్టిఫికేషన్, క్యాన్సిలేషన్ డీడ్లను నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై గతంలోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపించారు. ప్రస్తుతం నారాపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదైన పలు డాక్యుమెంట్లను పోలీసులకు సమర్పించినట్లు తెలిపారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై మల్లారెడ్డి మీద కొన్ని సివిల్, క్రిమినల్ కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

నకిలీ పత్రాలు, మోసం, డబుల్ రిజిస్ట్రేషన్లు, అనధికారిక ప్లాట్ కేటాయింపులపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికితీయాలని పోలీసులను కోరారు. బాధితుల ప్రయోజనాలను కాపాడేందుకు సంబంధిత రిజిస్ట్రేషన్ రికార్డులు, సొసైటీ బైలా, సభ్యత్వ రిజిస్టర్లు, ప్లాట్ కేటాయింపు పత్రాలను పూర్తిగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సత్యనారాయణపురం కాల నీ అధ్యక్షుడు ఏ.జంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి టి. భాస్కర్,కోశాధికారి సోలిపురం ముత్యంరెడ్డి,సహాయ కార్యదర్శి జి రంగారెడ్డి,ముఖ్య సలహాదారులు మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా తయారీకి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

**→ కొయ్యూరు ఎస్సై మహేందర్ కుమార్ హెచ్చరిక**

మల్హర్, ఆగస్టు 21 విజన్ ఆంధ్ర : మండలంలోని అడువలపల్లి గ్రామానికి చెందిన నలుగురు గుడుంబా తయారీదారులను గుర్తించి, మండల తాసిల్దార్ గారి ముందు లక్ష రూపాయల పూచీకత్తుతో బైండోవర్ చేసినట్లు కొయ్యూరు ఎస్సై మహేందర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వీరు మళ్లీ గుడుంబా తయారీకి పాల్పడితే చట్టపరమైన కేసులతో పాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న గుడుంబా తయారీదారులందరినీ గుర్తించి, త్వరలోనే తాసిల్దార్ ముందు బైండోవర్ చేస్తామని ఎస్సై మహేందర్ కుమార్ స్పష్టం చేశారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారిని కోర్టుకు హాజరు పరచగా ఐదు రోజు ల జైలు శిక్ష విధించింది..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్ట్ 21 ( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రాంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు వారిని ఆర్మూర్ డివిజన్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ ముందు హాజరు పరచగా కోర్టు వారికి ఒక్కొక్కరికి ఐదు రోజులు పాటు సాధారణ జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ప్రజలకు ముఖ్యమైన సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు వాహనదారులు ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపకూడదు కఠిన చట్టాలు నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో భారీ జరమణాలు మరియు జైలు శిక్షలు పెరిగాయి మరియు దుకాణాలు సమయపాలన ఆర్మూర్ పట్టణంలోని వ్యాపారాలు దుకాణదారులు తమ షాపులను నిర్ణీత సమయానికి మూసివేయాలి మైనర్ డ్రైవింగ్ వద్దు తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు చిన్న పిల్లలకు బైకులు లేదా ఇతర వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ సూచించారు.

# నాణ్యత గుత్తేదారు కెరుక...!

**- కాంట్రాక్ట్ ఒకరైతే పనులు వేరొకరివి**

**- గుత్తేదారులు అధికారుల కుమ్మక్కు**

టేక్మాల్ ఆగస్టు 21: (విజన్ ఆంధ్ర) గ్రామాల్లో కోట్లాది రూపాయల ప్రజాధనంతో జరిగే అభివృద్ధి పనులు నాణ్యతలో డొల్లతనం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. మాది కాదు మా అత్తగారు సొమ్ము అన్న తీరుగా అధికార యంత్రాంగం వ్యవహరించడంతో అక్రమాలకు అడ్డు అదుపు లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు పూర్తి చేసి చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేది ఎప్పుడు అని ఎదురుచూస్తున్న ప్రజలు..! రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వేచించి భవనాలను నిర్మిస్తుంటే కొందరు గుత్తేదారులు మాత్రం కనీస నాణ్యత పరిమాణాలు లేకుండా ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నారు. భవన నిర్మాణంలో పనులు ఎలా జరుగుతున్నాయో అనే విషయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడానికి ఈ భవనమే నిదర్శనం.. అని తెలుసుకోవచ్చు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ 2024 లో 2.45 లక్షల ఎన్ హెచ్ ఎం (వీఎవీ) జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే కానీ అప్పటినుండి ఇప్పటివరకు ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు నత్త నడక విధంగా కొనసాగుతున్నాయి. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యాంగ పనులు చేస్తున్నాడని ప్రజలలో చాలా విమ



న్న బ్రిక్కును సక్రమంగా వేయకపో ఉన్నాయి. నాసిరకం ఇసుక సిమె కొన్ని ఏళ్లలోనే శిథిలావస్థకు చేరే స్లాబ్ వరకు పనులు పూర్తయి నిలిచిపోయాయి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం బోరు వేసినప్పటికీ మోటర్ బిగించిన బోరులో నీరు లేకపోవడంతో గ్రామానికి సంబంధిత వాటర్ ట్యాంక్ నుండి పైపు బిగించి అక్రమంగా నీటిని తీసుకొని నిర్మాణం కోసం వినియోగిస్తున్నారు. దీంతో గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ త్రాగునీరు ఇబ్బందులు ఎదురవుతున్నాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పనులు ప్రస్తుతం స్లాబ్ పూర్తిగా నీటి క్యూరింగ్ సక్రమంగా చేయకపోవడంతో భవిష్యత్తులో ప్రమాదంగా మారే అవకాశం ఉ ంది. తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తిచేసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

లివివరణ:లి సంబంధింత కాంట్రాక్ట్ వెంకట్ రెడ్డి కి ఫోన్ చేయగా కాంట్రాక్ట్ ను నేనే కానీ వేరే కాంట్రాక్టర్ హైదర్ పనులు చేపడుతున్నారని నాకు ఎలాంటి విషయాలు తెలియదు అని సమాధానం ఇచ్చాడు ఈ విషయం పై హైదర్ కాంట్రాక్టర్ కు ఫోన్ చేయగా గత ఆరు నెలలుగా బిల్లు లు రావడం లేదని నిర్మాణ పనులు ఆపడం జరిగింది. తెలిపారు.

# గుంటక రమేష్ హత్యా నిందితులు అరెస్ట్

**డి ఎస్ పి క్రిష్ణ కిషోర్.**

తొర్రూర్ ఆగస్టు 21(విజన్ ఆంధ్ర) : తొర్రూర్ మండలం మడిపల్లి గ్రామానికి చెందిన గుంటుక రమేష్43, సంవత్సరాలు తండ్రి: సోమయ్య అనే వ్యక్తి దారుణహత్యకు, గురయ్యారు. ఈఘటనకు,సంబంధించి 13 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు విలేకరుల సమావేశంలో తోరూర్ డిఎస్పి కే. కృష్ణ కిషోర్,వెల్లడించారు. మృతుడు గుంటుక రమేష్, అతని సామాజిక వర్గానికి చెందిన కుల పెద్దలను తరచూ దూషిస్తూ,చంపుతా అని బెదిరిస్తూ ఉండేవారని గ్రామంలో ఒకరి 5వ రోజు సంతాప సభ, జరిగిన రోజు బోజన సమయంలో బెదిరింపులకు,పాల్పడుతున్నాడనే ఆగ్రహంతో ఒకే కులానికి చెందిన 13 మంది వ్యక్తులు ఈ దాడికి ఒడిగట్టారు. 2026 ఆగస్టు 19న నిందితులందరూ కలిసి రమేష్పై కర్రలు,బండరాళ్లతో తీవ్రంగా దాడి చేసి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని గ్రామానికి సమీపంలో ఉన్న చెరువులో పడేసినట్లు నిందితులు పోలీసుల విచారణలో అంగీకరించారు. మృతుని భార్య గుంటుక రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 2026 ఆగస్టు 21న ఉదయం, ఈ కేసులో ప్రధాన నిందితుడైన (ఖా1) కాగితపు యకయ్య ఇంటి వద్ద నిందితులంతా సమావేశమై,పారిపోవడానికి ప్రణాళికలు వేస్తున్నారనే



విశ్వసనీయ సమాచారం అందుకొన్న పోలీసులు, సీఐ గణేష్ ఆధ్వర్యంలో ఎస్సై మహేందర్ రెడ్డి పర్యవేక్షణలో నిందితులను వెంటనే దాడి చేసి 13 మందిని అదుపులోకి తీసుకున్నా మణి తెలిపినారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి లోతుగా విచారిస్తున్నామని డిఎస్పి కే. కృష్ణ కిషోర్ తెలిపారు. గ్రామంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్లు, వీడియో రికార్డింగ్లను నిశితంగా ,పరిశీలిస్తున్నామని, ఈహత్యలో, భాగస్వాములైన వారందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి స్పష్టం చేశారు.

# నిల్వ నీటిపై నిఘా.. దోమలపై దండయాత్ర!

**- మహాదేవపురంలో 'ఫ్రైడే--డ్రై డే' కార్యక్రమం**

**- ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**

**- ఎంటమాలజీ అధికారులు, ఆర్డబ్ల్యూఏ సభ్యులతో కలిసి అవగాహన కార్యక్రమం**

గాజులరామారం, ఆగస్టు 21 (విజన్ ఆంధ్ర): దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణలో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని 277--మహాదేవపురం వార్డులో 'ఫ్రైడే--డ్రై డే' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బతుకమ్మ బండ ప్రాంతంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం అధికారులు, కాలనీ ఆర్డబ్ల్యూఏ




సభ్యులు పాల్గొని స్థానికులకు దోమల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో, ఖాళీ ప్రదేశాల్లో, ఇంటి పైకప్పులపై, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వస్తువులు తదితరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా నిల్వ నీరే దోమల ఉత్పత్తికి ప్రధాన కారణమని, నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే 'ఫ్రైడే--డ్రై డే' కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీరు నిలిచే ప్రదేశాలను శుభ్రం చేసుకోవడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని వివరించారు. ప్రజలు అధికారులు సూచించిన జాగ్రత్తలను పాటించి పరిసరాల పరిశుభ్రతకు సహకరిస్తే దోమల బెడదను గణనీయంగా తగ్గించవచ్చని ఎంటమాలజీ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఆర్డబ్ల్యూఏ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.